


## ధాన్యం కొనుగోళ్లలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచుతా

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 25, మార్చి 2025 16 పేజీలు




## ప్రశ్నాపత్రం లీక్ కేసులో..
# 11 మంది అరెస్ట్

- ఆరుగురు రిమాండ్
- విచారణ చేసిన ముగ్గురు సీఐల బృందం
- సిఎస్, డివో తొలగింపు
- ఇన్విజిలేటర్ సస్పెండ్
- రహస్యంగా విచారణ చేసిన పోలీసులు

### ఈనెల 21న నకిరేకల్లో లీకైన ప్రశ్నాపత్రం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన రోజే ప్రశ్నాపత్రం లీక్ అయిన సంఘటన నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. ఈనెల 21న తెలుగు సబ్జెక్టు పరీక్ష జరిగింది. పరీక్ష ప్రారంభమైన 15 నిమిషాలకే తెలుగు ప్రశ్న పత్రం లీక్ అయిందని పలువురు యువకుల వాట్సప్ లో చెక్కర్లు కొట్టడంతో కలకలం సృష్టించింది. ప్రశ్నాపత్రం లీకైన సంఘటన శాలిగౌరవరంలో వెలుగులోకి రావడంతో అధికారులు మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రాలకు చేరుకొని ప్రశ్నాపత్రం లీకైన విషయమై విచారణ జరిపారు. రెవిన్యూ పోలీస్ శాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఆ తర్వాత నకిరేకల్ చేరుకొని గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. గుర్తు తెలియని వ్యక్తి వచ్చి పరీక్షా కేంద్రంలోని విద్యార్థిని నుంచి ప్రశ్నాపత్రం ఫోటో తీసుకుని వెళ్లినట్లు అధికారుల విచారణలో వెల్లడయింది. వెంటనే అక్కడ విధుల్లో ఉన్న ముగ్గురు ఇన్విజిలేటర్లను

2లో..



- -రెవెన్యూ శాఖలో ఆగని అక్రమ భూ దందాలు
- -కోట్లకు పడగలెత్తుతున్న రెవెన్యూ శాఖ అధికారులు
- -కలెక్టర్ కన్నెర్ర చేసిన ఆగిన సెటిల్‌మెంట్స్

## తవ్విన కొద్దీ వెలుగులోకి..
# కాసుల కక్కుర్తి లీలలు

భువనగిరి, ప్రభాతవార్త : వడ్డించే వాడే మనవాడు అయితే ఏ బంతిలో కూర్చుంటే ఏమిటి అనేది పాత సామేత. అధికారులు మనోళ్ళు అయితే ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న ... వాటి జోలికి ఎవ్వరూ రారనే కొత్త సామెత ... ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో అదే తీరున అక్రమార్కుల భూ దందా యద్దేశ్చగా సాగుతుందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూములకు పట్టాలు సృష్టించడం, లేని భూములు ఉన్నట్లు చూపడం, అసైన్డ్‌భూములను కొనుగోలు చేసినట్లు పట్టాలు మారుస్తూ జిల్లా పరిధిలోని కొన్ని తహసిల్దార్ కార్యాలయాల్లో పనిచేసే రెవెన్యూ శాఖ సిబ్బంది కాసుల కక్కుర్తికి అలవాటు పడి జిల్లా కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

జిల్లా కేంద్రం నడిబొడ్డున గల పెద్దచెరువులో ఆయకట్టు 200ల ఎకరాలు ఉండగా 100 మంది రియాల్టర్‌లు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ నిబంధనను అతిక్రమిస్తూ దర్జాగా ప్లాట్‌ల విక్రయాలు జరుగుతున్నా అటువైపు కన్నెత్తి చూసే నాధుడే కరువయ్యారని

2లో..



2లో..

# యువకులే టార్గెట్..

### మండలంలో జోరుగా ఆన్‌లైన్ బెట్టింగులు

- ఆకర్షితులై చెడు వ్యసనాలకు బానిసలవుతున్న యువత
- అప్పులపాలై దిక్కుతోచని స్థితిలో తల్లిదండ్రులు
- రెచ్చిపోతున్న బెట్టింగ్ యాప్ ప్రమోటర్లు
- నియంత్రించలేకపోతున్న అధికారి యంత్రాంగం

చింతపల్లి, ప్రభాతవార్త:
ఒకప్పుడు జూదం అంటే ఒక ప్రాంతంలో నలుగురు చేరి డబ్బులు పెట్టి ఆడేవారు.నేటి ఆధునిక స్మార్ట్‌ఫోన్ యుగంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనం పల్లెలోకి పాకింది.ఆన్‌లైన్ బెట్టింగ్,ఐపిఎస్ క్రికెట్,కెపిఎల్ కబడ్డీ ,పేకాట,ఇతర జూదంలు ఏదైనా సరే యువకుల ప్రాణాలను బలిగొంటూ కుటుంబాలను నాశనం చేస్తున్నాయి.ఒకప్పుడు విదేశాల్లో ,నగరాల్లో అందుబాటులో ఉన్న ఈ ఆన్‌లైన్ జూదం స్మార్ట్ ఫోన్ ,ఇంటర్నెట్ సౌకర్యాలతో

# ప్రశ్నాపత్రం లీక్ కేసులో 11 మంది అరెస్ట్

## (మొదటి పేజీ తరువాయి..)

విధుల్లో నుంచి రిలీవ్ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇన్విజిలేటర్ను సస్పెండ్ చేశారు. సిఎస్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ను విధుల నుంచి తొలగించారు. డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈనెల 21న తెలుగు పరీక్ష 12 గంటల 30 నిమిషాలకు ముగిసినప్పటికీ అధికారులు శాలిగౌరారంలోని పరీక్షా కేంద్రాల్లో ప్రశ్నాపత్రము లీకైన సంఘటనపై విచారణ జరపడంతో 1.15 గంటలకు విద్యార్థులను బయటకు పంపారు. లీకైన పేపర్ ఫోటోతో పరీక్షా కేంద్రంలో క్షుణ్ణంగా విచారణ చేశారు. వాట్సాప్ లో నీకైనా పేపర్ సీరియల్ నెంబర్ను మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రంలో పేపర్ సీరియల్ నెంబర్ను సరి చూశారు. విషయము ఉన్నత అధికారులకు తెలియపరచిన అనంతరము వారి ఆదేశాల మేరకు విద్యార్థులను బయటకు పంపించారు. పకడ్బందీగా అధికారులు విచారణ చేశారు. నకిరేకల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రంలోని ఎనిమిదవ నెంబరు గది నుంచి ప్రశ్నా పత్రం చిత్రాలు బయటకు వచ్చినట్లు గుర్తించారు. ప్రశ్నాపత్రం పేజీలపై కోడ్ నెంబర్ను హైదరాబాదులోని డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ కు పంపి అది ఏ పరీక్షా కేంద్రానికి చెందినదో గుర్తించి సదరు అధికారులను నల్లగొండలోని ఓ ప్రదేశంలో రహస్యంగా విచారించారు. కేంద్రం ప్రహరీ గోడ దూకి కిటికీ వద్దకు వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు పరీక్ష రాస్తున్న బాల బాలికల వద్ద ఉన్న ప్రశ్నాపత్రాన్ని చరవాణిలో ఫోటో తీసినట్లు అధికారులు విచారణలో గుర్తించారు. ప్రశ్నలకు నకలు జవాబు చీటీ కాపీలను సిద్ధం చేసి లోపలికి పంపించేందుకు ప్రయత్నం చేయగా కొందరు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో లీకేజీ వ్యవహారము బయటపడినట్లు తెలుస్తుంది. లీకేజ్ వ్యవహారాన్ని నల్లగొండ ఎస్పీ సీరియస్ గా తీసుకొని దర్యాప్తు నిమిత్తము ముగ్గురు సీఐలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. నాలుగు రోజులుగా విచారణ పకడ్బందీగా చేపట్టారు. ఎట్టకేలకు కేసు పూర్వాపరాలను పరిశీలించి సంఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి సోమవారము అరెస్ట్ చేసి రిమాండ్కు పంపారు. పదవ తరగతి తెలుగు ప్రశ్న పత్రం లీకు కేసులో 11 మంది అరెస్టు కాగా ఆరుగురిని రిమాండ్ కు పంపారు. చిట్ల ఆకాష్, బండి శ్రీనివాస్, చెట్ల శివ, గుడు గుంట్ల శంకర్, బ్రహ్మదేవర రవిశంకర్, మరో మైనర్ బాలుడిని నకిరేకల్ పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి ముందు హాజరు పరిచారు. జడ్జి ఆదేశాల మేరకు ఆరుగురికి రిమాండ్ విధించి జైలుకు పంపినట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా పోగుల శ్రీరాములు, తలారి అఖిల్ కుమార్, ముత్యాల వంశీ, పల్స అనిల్ కుమార్, రాహుల్ పై కేసు నమోదు చేశారు. ఇది ఇలా ఉండగా నేరము ఒకరిది శిక్ష మరొకరికి అన్నట్లుగా ఆకతాయిలు చేసిన పనికి ఉద్యోగులు బలి కావలసి వచ్చింది. నకిరేకల్ పట్టణంలోని ఎస్ఎల్బీసీ బాలికల గురుకుల పాఠశాల పరీక్షా కేంద్ర వద్ద ఆకతాయిలు దొంగ చాటున వచ్చి కృష్ణా పత్రం ఫోటో తీసుకొని జవాబులు తయారుచేసి పంపేందుకు ప్రయత్నించిన విషయం బయటికి రావడంతో ఒక్కసారిగా రాష్ట్రవ్యాప్తంగా కలకలం లేపింది. ఈ సంఘటనలో మైనర్ బాలుడు ఉండటము గమనించదగ్గ విషయం. నకిరేకల్ లో 10వ తరగతి పరీక్షా కేంద్రం నుండి మొదటి రోజే తెలుగు ప్రశ్నాపత్రం వాట్సాప్ లో చక్కర్లు కొట్టిన సంఘటన అందరిని అప్రమత్తం చేసింది. సి ఎస్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్లు, విద్యాశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పకడ్బందీ పరీక్షల నిర్వహణపై ఫోకస్ పెట్టారు. స్క్వాడ్స్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తూ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నందున అధికారులు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అలర్ట్ అయ్యారు. ఈ సంఘటనతో పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నాకే పాపం తెలియదు నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని ఎస్ఎల్ బీసీ బాలికల గురుకుల పాఠశాలలో తెలుగు ప్రశ్న పత్రము లీకుపై తనకే పాపము తెలియదని విద్యార్థిని ఝాన్సీ లక్ష్మి  ్మ అన్నారు. అధికారులు బాలికను డిబారు చేయగా స్పందించారు. ఆకతాయిలు వచ్చి కిటికీ దగ్గర పరీక్ష రాస్తున్న పేపర్ చూపించు లేకపోతే రాయితో కొడతామని బెదిరించి ప్రశ్నాపత్రం ఫోటో తీసుకున్నారని ఝాన్సీ లక్ష్మీ  ్మ తెలిపారు. ఆ సమయంలో తనకు భయం వేసిందని ఏమి చేయాలో అర్థం కాక పేపర్ చూపించానని పేర్కొన్నారు. ఇందులో తన ప్రమేయం ఏమీ లేదని తన డిబార్ ను రద్దు చేయాలని బాలిక అధికారులను కోరారు. ఎవరో చేసిన తప్పుకు తనను బలి చేయవద్దని దయచేసి పరీక్ష రాసే అవకాశం కల్పించాలని అధికారులను వేడుకున్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో జిల్లాను మొదటి స్థానంలో ఉంచుతా

## (మొదటి పేజీ తరువాయి..)

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 24**

ధాన్యం కొనుగోళ్లలో ఉమ్మడి నల్లగొండ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచుతానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాలభావి వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ రైతులు రబీ ధాన్యాన్ని శుభ్రం చేసి, ఆరబెట్టి తేమను పరీక్షి  ంచుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసిందని, అంతేకాక సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధాన్యం సేకరణ, కొనుగోలులో రైతులు, పిఎసిఎస్ లు, ఐకెపి కేంద్రాలు ప్రభుత్వానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రబి లో జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని అవసరమైతే ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాలను పెంచుతామన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీరు ,ఓఆర్ఎస్ పాకెట్లు ఏర్పాటు చేయాలని, తాటి మట్టలతో నీడను ఏర్పాటు చేయాలన్నారు. మిల్లర్లు న్యాయంగా వ్యాపారం చేయాలని, తప్పులు చేయవద్దని, తేమ పేరుతో అనవసరంగా రైతులను ఇబ్బందులు చేయవద్దని,లేదంటే తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యానికి ప్రోత్సాహం ఇవ్వడంలో భాగంగా 500 రూపాయలు బోనస్ ఇస్తున్నదని, ఉగాది నుండి ఉమ్మడి నల్గొండ జిల్లా హుజూర్నగర్ నుండి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని, గతంలో ధాన్యం రీసైకిలింగ్ అయ్యే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఏ ఎం ఆర్ పి ఉదయ సముద్రం ద్వారా సాగు నీరు అందించామని, దీనివల్ల ఈ సంవత్సరం లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, ఎల్లారెడ్డిగూడెం వరకు సాగునీరు అందిస్తున్నామని, శ్రీశైలం హైడెల్ ప్రాజెక్టు ద్వారా ఏఎమ్ఆర్పి నుండి నీరు తీసుకురానున్నామని ఆయన తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల పూర్తి చేయడం ద్వారా మర్రిగూడెం చెరువుకు నీళ్లు ఇస్తామని, కాలువల ద్వారా నీరు అందించేందుకు భూసేకరణ పూర్తి చేయడం జరిగిందని, బ్రాహ్మణ వెల్లేముల ద్వారా కట్టంగూరు, నార్కెట్ పల్లి, మునుగోడులో రానున్న మూడు, నాలుగు నెలల్లో కాలువలు పూర్తయితే లక్ష ఎకరాలకు నీరు రానుందని తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనులను పూర్తి చేస్తామని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని ఆయన చెప్పారు . జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ధాన్యాన్ని ధృవీకరించాలని ,దొడ్డు,సన్న ధాన్యాన్ని వేరువేరుగా నింపాలని, ధాన్యం కొనుగోలుకు ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ,ఈ స్క్వాడ్స్ ఎప్పుడు అందుబాటులో ఉండాలని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి రెండు సీజన్లకు సాగునీరు అందించడం వలన లక్ష ఎకరాలయకట్టు పెరిగిందని, ధాన్యం రాకను బట్టి అవసరమైతే కోనుగోలు కేంద్రాలు పెంచుతామన్నారు. గత సంవత్సరం సన్న బియ్యం 45 వేల మెట్రిక్ టన్నుల దాన్యం పండించిన రైతులకు 22 కోట్ల రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందని, వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువమంది సన్న ధాన్యం పండించడంపై దృష్టి సారించాలన్నారు. డి సి సి బి చైర్మన్ కుంభం శ్రీనివాస రెడ్డి,పి ఏ సి ఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్,అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి హరీష్, తదితరులు మాట్లాడారు. కాగా ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి,డిసిఓ. పత్యా నాయక్, మార్కెటింగ్ ఏ డి ఛాయాదేవి ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# తవ్విన కొద్ది వెలుగులోకి వస్తున్న కాసుల కక్కుర్తి లీలలు

## (మొదటి పేజీ తరువాయి..)

సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నా. సూర్యాపేట జిల్లాలో 1225 చెరువులు ఉండగా, అందులో 24 పైగా చెరువులు ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు లేకపోలేదు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఊరచెరువు, నాగులకుంట చెరువులు, ఆక్రమణలకు కొనసాగుతున్నాయి. అదే మోత్కూరు మండల కేంద్రంలోని ఊరచెరువులో ఎఫ్టీఎల్ పరిధిని దాటి ఓ వ్యక్తి దర్జాగా రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకుని పట్టాల మార్పిడి చేసుకున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. రెవెన్యూ వ్యవస్థను ఎంత ప్రక్షాళన చేసినా, అందులో కూకటి వేళ్లల్లో నిండిపోయిన అవినీతిని, అక్రమాలకు చెక్‌పెట్టేందుకు జిల్లా కలెక్టర్ ఒకవైపు, రెవెన్యూ అదనపు కలెక్టర్ మరొకవైపు కొరడా ఝులిపిస్తున్నా కొంతమంది రెవెన్యూ అధికారులు, రాజకీయ పలుకుబడిని అడ్డం పెట్టుకుని అక్రమ పట్టాలకు తెర లేపుతున్నారన్న ఆరోపణలు జిల్లాలో లేకపోలేదు. భూ రెవెన్యూ దస్త్రాలకు ఆధారమైన పహానీలను జిల్లా పరిధిలోని కొంతమంది రెవెన్యూ సిబ్బంది ట్యాంపరింగ్ చేయడంతో పాటు ఏకంగా పహానీలలో పొందు పరిచిన పేజీలను మార్చడమే కాకుండా గతంలో వీఆర్‌వోగా విదులు నిర్వహిస్తూ రిటైర్డ్ అయిన అధికారులచే తిరిగి రాయిస్తూ సదరు పేజీలను చేర్చుతూ స్పైరల్‌బైండింగ్ చేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఈ వ్యవహారం ఆత్మకూరు(ఎం), రాజాపేట, యాదగిరిగుట్ట, గుండాల, భూదాన్‌పోచంపల్లి తదితర మండలాల్లో కొనసాగుతున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదగిరిగుట్ట, రాజాపేట, గుండాల, పోచంపల్లి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్ధార్‌లు లేకపోవడంతో అందులో పనిచేసే సిబ్బందిలో కొంతమంది ధరణిలో లొసుగులను అడ్డం పెట్టుకుని సర్వే నెంబర్‌లలో లేని భూములను సృష్టిస్తూ సర్వే నెంబర్‌లకు సంబంధం లేని వ్యక్తులకు పట్టాల మార్పిడి చేస్తున్నారన్న ఫిర్యాదులు ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలస్తుంది. తుర్కపల్లి, భువనగిరి తహసిల్దార్ కార్యాలయాలకు ఇతర ప్రాంతాల్లో పనిచేసే తహసిల్దార్‌లు ఇంచార్జ్‌లుగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. కాగా ... యాదగిరిగుట్ట మండల కేంద్రంలో మండలంలోని జంగంపల్లిలో రికార్డులను తారుమారు చేసి తమ భూమిని కాజేశారని కొంతమంది రైతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే అందుకు గల ఆరోపణలపై సమగ్ర విచారణ నివేదిక అందించాలని భువనగిరి ఆర్డీవోకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. ఇదే పరిస్థితి గుండాల మండలంలో నెలకొనడంతో సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడంతో అందుకు సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను తయారు చేయడంతో పాటు అక్రమాలకు పాల్పడ్డ బాధ్యుల కూపీ లాగేందుకు ఆర్డీవో తనదైన శైలీలో వివరాలను సేకరిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఒక వైపు గ్రామీణ ప్రాంతాల నుంచి భూ సమస్యలను పరిష్కరించాలంటూ జిల్లా కేంద్రానికి రాకుండా చెక్ పెట్టేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేస్తుంటే తహసిల్దార్ కార్యాలయాల్లో పనిచేసే కొంతమంది సిబ్బంది కాసులకు కక్కుర్తి పడి అమాయక ప్రజల నుంచి అందిన కాడికి అమ్యామ్యాలు దండుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఏ తహసిల్దార్ కార్యాలయంలో ఏ సిబ్బంది అయినా పహానీలను ట్యాంపర్ చేయడంతో పాటు రికార్డులను తారుమారు చేస్తూ తప్పుడు రికార్డులు సృష్టిస్తూ పట్టాలు మార్పిడి చేసే అధికారుల అక్రమాల బాగోతాలపై కొరడా ఝులిపిస్తే మరిన్ని అవకతవకాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు.

# యువకులే టార్గెట్

## (మొదటి పేజీ తరువాయి..)

మారుమూల పల్లెలకు చేరాయి.పైకి కనిపించకుండా చాపకింద నీరులా ఆన్‌లైన్ జూదంలో వేలకు వేలు మాయమవుతుండటంతో పలువురు యువకులు లక్షల్లో అప్పులపాలవుతున్నారు.అన్‌లైన్ బెట్టింగ్ లో డబ్బులు కోల్పోయి అప్పులపాలైనవారు ఎటూ పాలుపోక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతూ ఉన్నారు.ప్రస్తుతం ఇది నల్లగొండ జిల్లా చింతపల్లి మండల పరిధిలోని మాల్ పట్టణ కేంద్రానికి చెందిన ఓ అన్‌లైన్ గేమ్ ప్రమోటర్ భాగ్యనగరాన్ని అడ్డాగా చేసుకొన్ని పల్లెల్లో నిరుద్యోగయువతను మద్యానికి,గంజాయికి బానిసలను చేసి తాను ఆన్‌లైన్ గేమ్ ఆడటంవల్ల కోట్లు సంపాదించానని నమ్మబలికి వారిని ఈ జూదంలోకి లాగి వెయ్యి లక్షకు లక్ష అంటే అమాయక యువకులను బెట్టింగ్‌లోకి లాగి కోట్లు గడిస్తున్నట్లు తెలుస్తోంది.గత కొద్దిరోజుల క్రితం ఈ గేమ్ ప్రమోటర్‌పై హైద్రాబాద్‌లో కేసు కూడా నమోదు అయినట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ గేమ్ ప్రమోటర్ సోషల్ మీడియాలోని పలు మాద్యమాలను వినియోగిస్తూ తాను భారీ మొత్తంలో ఆన్‌లైన్ గేమ్ ద్వారా డబ్బులు ఆర్జిస్తున్నట్లు నోట్ల కట్టలను ప్రదర్శిస్తూ యువతను ఆకట్టుకోవడం జరుగుతుందని ,తాను స్వల్ప కాలంలో ఇంత డబ్బు సంపాదించానని సదరు యాప్ ప్రమోటర్ యువతను పెడదారి పట్టిస్తూ అన్‌లైన్ బెట్టింగ్‌లకు ప్రోత్సహిస్తున్నాడనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.ఆన్‌లైన్‌లో వేలకు వేలు పెట్టి జూదం ఆడుతూ ఒకటి రెండు సార్లు డబ్బులు వచ్చేసరికి పందానికి యువత అలవాటు పడిపోతున్నారు. పోగొట్టుకున్న డబ్బులు మళ్లీ రాబట్టుకోవాలనే ఉద్దేశంలో బెట్టింగులు కాస్తూ యువత వేలు,లక్షల రూపాయలు కోల్పోతున్నారు.ఈ బెట్టింగ్‌లో డబ్బులు పెట్టేందుకు తెలిసినవారివద్ద అప్పులు తీసుకుంటున్నారు.బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకుంటుండటంతో అప్పు ఇచ్చినవారికి తిరిగి చెల్లించే మార్గం లేక దిక్కుతోచని స్థితిలో యువత కొట్టుమిట్టాడుతున్నారు.గ్రామీణ ప్రాంత గ్రామీణ ప్రాంత యువత సోషల్‌మీడియా అవగాహనారాహిత్యంతో స్వల్పకాలంలో కోటీశ్వరులు కావాలనే ఆలోచనతో పెడదారి పట్టడానికి ఇలాంటి యాప్‌లు దోహదపడుతున్నాయని తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు.ప్రస్తుతం నడుస్తున్న ఐపిఎల్ క్రికెట్‌లో కూడా భారీ సంఖ్యలో యువత భారీ మొత్తాన్ని వెచ్చించి బెట్టింగ్‌లకు పాల్పడుతన్నట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా ప్రభుత్వ రంగ సంస్థలు ఈ ఆన్‌లైన్ బెట్టింగ్‌లను నియంత్రించడంలో విఫలమయ్యాయని ఆరోపణలు వనిపిస్తున్నాయి.ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి యువత పెడదారిన పట్టకుండా ఆన్‌లైన్ గేమ్‌లకు ,బెట్టింగ్‌లకు మూలకారకులైనవారిని శోధించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ఆన్‌లైన్‌లో ఆట:

డ్రీమ్ 11,డఫాబెట్,దిన్‌ఆప్,విన్‌గో యాప్‌లో ఐపిఎసల్ రెండు టీంలలోంచి క్రీడాకారులను ఎంచుకొని ఒక టీంగా ఏర్పాటు చేసుకొని వారిపై పందం కాయడం,మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తున్న బ్యాట్స్‌మెన్ ఎన్ని పరుగులు చేస్తాడు,ఒక ఓవర్‌లో ఎన్ని రన్‌లు వస్తాయి,ఒక బాల్‌కు ఎన్ని పరుగులు వస్తాయనే అంశాలను అంచనా వేస్తూ యాప్‌లలో పందెం కడితే రెట్టింపు లేదా 5రెట్లు ,పది రెట్లు డబ్బులు ఇస్తామని అప్పటికప్పుడు ప్రకటించడంతో వాటిపై బెట్టింగ్ వేస్తున్నారని సమాచారం. ఒక వైపు మ్యాచ్ లైవ్ చూస్తూనే మరోవైపు బెట్టింగ్ యాప్‌లలో క్షణాల వ్యవధిలోనే వేలకు వేలు పందెం కాస్తూ పోగొట్టుకుంటున్నారు.ఈ పందాలకు డబ్బుల చెల్లింపు అంతా ఆన్‌లైన్ ద్వారానే సాగుతున్నట్లు తెలుస్తోంది.

### బెట్టింగ్ వలలో యువత:

బెట్టింగ్ వలలో ప్రధానంగా యువత చిక్కుకొంటుంది. చదువుకోవాల్సిన వయసజులో బెట్టింగులు కాస్తూ వేల నుంచి లక్షల రూపాయలను పోగొట్టుకుంటున్నారు.ఈ వ్యసనం వదలలేక అప్పులు చేస్తున్నారు.రుణ యాప్‌లను ఆశ్రయిస్తున్నారు.అప్పులు తిరిగి చెల్లించలేక ఆ ఒత్తిడిలో చదువులను గాలికి వదిలేస్తున్నారు.అప్పుల ఒత్తిడి ఇంకా ఎక్కువైతు ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు.న ఇలా యువత ప్రాణాలను తీసే స్థాయికి బెట్టింగ్ మహమ్మారి విస్తరించడం సర్వత్రా ఆంధోళన కలిగిస్తోంది.

# హత్య కేసులో 13 మంది నిందితుల అరెస్టు

### కేసు వివరాలను వెల్లడించిన ఎస్పీ నరసింహ




**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)** ఈనెల 17 వ తేదీన నూతనకల్ పోలీస్ స్టేషన్ పరిధి మిర్యాల గ్రామంలో జరిగిన మెంచు చక్రయ్యగౌడ్ హత్యకు సంభందించి 13 మంధిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. సూర్యాపేట డి.ఎస్.పి రవి, తుంగతుర్తి సర్కిల్ సీఐ శ్రీను, నూతనకల్ ఎస్సై మహేందరనాథ్ లతో కలిసి జిల్లా పోలీసు కార్యలయం లో సోమవారము ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఎస్పీ వెల్లడించారు. హత్య కేసు కు సంబంధించి పూర్వాపరాలను ఎస్పీ విలేకరులకు తెలిపారు. ఈ నెల 17 వ తేదీన నుతనకల్ మండలం మిర్యాల గ్రామంలో సాయంత్రం సమయంలో సుమారు 4:30 నుండి 5 గంటల సమయంలో గ్రామ పెద్ద గా ఉన్న మెంచు చక్రయ్య గౌడ్ ను అదే గ్రామానికి చెందిన దుండగులు కర్రలు, మారణ ఆయుదాలతో దాడి చేసి అత్యంత పాశవికంగా హత్యచేయడం జరిగినది. దీనిపై నూతనకల్ పోలీస్ స్టేషన్ నందు హత్యకేసు నమోదు చేశాం. దీనికి సంభందించి సూర్యాపేట జిల్లా పోలీసులు, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు చాలా సీరియస్ గా తీసుకోవడం జరిగినది. దీనిలో భాగంగా నేరానికి పాల్పడిన వారిని పట్టుకోవడం కోసం ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేయడం జరిగినది. సోమవారం ఉదయం తుంగతుర్తి పరిధిలో వాహనాలు తనికి చేస్తుండగా మెంచు చక్రయ్య హత్యలో పాల్గొన్న వ్యక్తి ని, హత్యకు కుట్ర పన్నిన సొంత కుటుంభ సబ్యులైన అల్లుడు కనకటి వెంకన్న మరియు వెంకటేశ్వర్లు, వెంకన్న భార్య సునీత తో కలిపి మొత్తం 13 మందిని ఆధుపులోకి తీసుకోవడం జరిగినది. వీరిని విచారించగా హత్యకు ఎలా పథకం పన్నారు, ఎలా హత్య చేశారు అనేది స్వచ్ఛందంగా ఒప్పుకున్నారు. దీనిని కేసు దర్యాప్తు లో నమోదు చేయడం జరిగినది. ప్రదానంగా ఈనెల 13 వ తేదీన గ్రామ బొడ్డురాయి మహోత్సవం సందర్భంగా అందరూ కలిసి చక్రయ్య హత్యకు పన్నాగం పన్నారు, గ్రామంలో అన్నీ కార్యకలాపాల్లో చక్రయ్య ఆదిపత్యం కొనసాగు తున్నది, మనకు అడ్డువస్తున్నాడు అని అడ్డ తప్పించాలని నిర్ణయించుకున్నారు. మిర్యాల గ్రామానికి చెందిన చక్రయ్య గత 30, 40 సంవత్సరాలుగా గ్రామంలో గ్రామ పెద్దగా చలామణి అవుతూ గ్రామ సర్పంచి గా పని చేశాడు, తన మూడవ కూతురుని కూడా సర్పంచ్ చేసినారు, అల్లుడు కనకటి వెంకన్న ను పిఏసిఎస్ చైర్మెన్ చేశారు.వ్యతిరేకంగా ఒక గ్రూపు గా ఏర్పడ్డారు. ఇలా వారి మద్య మనస్పర్ధలు కొనసాగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల అనంతరం 2023 లో మెంచు చక్రయ్య కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాడు, 2024 సం.లో కనకటి వెంకన్న కాంగ్రెస్ లోకి వచ్చారు, అయినప్పటికి చక్రయ్య ఆధిపత్యం కొంసాగిస్తున్న చక్రయ్యను అడ్డు తొలగించి నిర్ణయించుకున్నారు.ఈ నెల 13 వతేదీన జరిగిన బొడ్రాయి ఉత్సవాలు దీనికి ఆజ్యం పోశాయి. గతంలో చూస్తే గతంలో కనకటి వెంకన్న ఆధీనంలో ఉత్సవాలు జరిగేవి, చక్రయ్య ఈ సారి ఉత్సవాలను తన అధ్వర్యంలో జరపాలని బహిరంగంగా ప్రకటించిన దానిని తట్టుకోలేక చక్రయ్యను అడ్డుతొలగించాలని కనకటి వెంకన్న గ్రూప్ సభ్యులు అందరినీ పురమాయించి అంత ప్రత్యక్షంగా పాల్గొనాలని పరోక్షంగా సహకారం అందిస్తానని వెంకన్న తెలిపినారు. నిందితుడు వెంకన్న తన కుటుంబ సభ్యులు ,అనుచరులతో తన మామ మృతుడు మెంచు చక్రయ్యను చంపడానికి తన ఇంటి వద్ద పథకం పన్ని తన పథకం లో భాగంగా మార్చి 17న తన అనుచరులైన కనకటి శ్రవణ్ ,కనకటి లింగయ్య ,కనకటి ఉప్పలయ్య ,కనకటి శ్రీకాంత్ ,గంధసిరి వెంకటేష్ ,పెద్దింటి మధు ,పెద్దింటి గణేష్ ల పురమాయించి ప్రతిరోజూ తన వ్యవసాయ పొలానికి వెళ్ళి వస్తున్న చక్రయ్యను అడ్డగించి ఆయుదాలు ,వెదురు కర్రలతో అతి కిరాతకంగా హత్య చేశారు. ఇది అంతా దూరంగా చెట్ల పొదల్లో ఉండి గమనిస్తున్న కనకటి వెంకన్న, చక్రయ్య చనిపోయాడు అని నిర్ధారించుకుని అక్కడి నుండి అందరూ పారిపోయారు. నేరం చేసేటప్పుడు మొబైల్ ఫోన్స్ వాడితే దొరికిపోతామని గ్రహించి ఫోన్ లు అన్నీ స్వీచాఫ్ చేసి కొత్త ఫోన్ లు కొత్త నంబర్ లు తీసుకుని నేరానికి పాల్పడ్డారు. తెలిసిన నంబర్లు పేపర్ మీదరాసుకున్నారు, పేపర్ను స్వాదినం చేసుకున్నాం. దీనికి సంభందించి ప్రత్యక్ష నిందితులను కస్టడీ పిటిషన్ వేసి కస్టడీలోకి తీసుకుని దర్యాప్తు చేశాము. త్వరితగతిన ఫాస్ట్ ట్రాక్ బెస్ లో శిక్ష పడేలా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకుని త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా పోలీస్ శాఖ పని చేస్తుంది అన్నారు. ఈ కేసులో బాగా పని చేసి నేరస్తులను పట్టుకోవడం కృషి చేసిన అందరికీ రివార్డ్స్ అందించాం అన్నారు. నేరస్తుల నుండి రెండు కార్లు, ఒక కర్ర, 10 సెల్ ఫోన్స్, ఫోన్ నెంబర్లు రాసి ఉన్న కాగితాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి కేసు ఛేదించడము సమర్దవంతంగా పని చేసిన సూర్యపేట డి.ఎస్.పి రవి, డి. శ్రీను, సర్కిల్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, తుంగతుర్తి, ఐ. మహేంద్రనాథ్, ఎస్ఐ నూతనకల్, ఎం. వీరయ్య, ఎస్ఐమద్దిరాల, ఆర్. క్రాంతి కుమార్, ఎస్ఐతుంగతుర్తి నూతనకల్ పోలీసు స్టేషన్ సిబ్బందిని అబినంధించారు.

## చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రిలో... కాన్పుకు వచ్చిన గర్భణీని భయబ్రాంతులకు గురి చేసిన ప్రభుత్వ వైద్యులపై పోలీసులకు ఫిర్యాదు

**చౌటుప్పల్, మార్చి 24 ప్రభాతవార్త** కాన్పు కోసం వచ్చిన బాలింతను భయబ్రాంతులకు గురి చేసిన ప్రభుత్వ వైద్యులపై పూర్తి విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాదితురాలు జవ్వాజీ సాత్విక సోమవారం చౌటుప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చౌటుప్పల్‌కు చెందిన ఈసం లింగమ్మ జాతీయ రహదారిపై బండ్ల బండి పెట్టుకుని చిరు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తుంది. తన ఏకైక కుమార్తె రెండో కాన్పు కోసం చౌటుప్పల్‌లోని ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో కార్డు తీసుకుని వైద్యం పొందుతుంది. గత నెల 10వ తేదీన ప్రభుత్వ ఆస్పత్రిలో టీవీ స్కాన్ చేయించుకుంది. అక్కడ స్పష్టంగా రాకపోవడంతో డా॥ అలివేలు తమ ప్రైవేటు ఆస్పత్రిలో రూ.2 వేల ఫీజు తీసుకుని తల్లి, బిడ్డలు క్షేమంగా ఉన్నారని తెలిపి తిరిగి పంపించిందన్నారు. 12వ తేదీన ఆమె ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లినప్పుడు వైద్యులు పరీక్షించిన తర్వాత అంతా బాగానే ఉందని చెప్పి మరుసటి రోజు డెలివరీకి రమ్మని చెప్పారన్నారు. గత నెల 13వ తేదీన ఆస్పఓత్రికి వచ్చిన వెంటనే తనను అవమాపర్చడంతో పాటు డా॥అలివేలు, డా॥ శిల్ప, డా॥దేవేందర్‌లు నా పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించారన్నారు. నా పేదరికం గురించి తనను చిన్నచూపు చూడటంతో పాటు అసభ్య పదజాలంతో దూషించారని, తమ వద్ద డబ్బులు లేవని, మా అమ్మ పండ్లు అమ్ము కుంటూ జీవనం సాగిస్తున్నామన్నామని వైద్యులను వేడుకున్నా ఫలితం లేకుండా పోయిందన్నారు. పేదరికంలో ఉన్న నీకు రెండో కాన్పు అవసరమా అంటూ తీవ్ర మానసిక క్షోభకు గురి చేసేలా తనను కించపర్చారన్నారు. తన ప్రాణాలను కాపాడాలని వేడుకున్నా రక్షించాల్సిన వైద్యులు చాలా నిరుత్సాహపరిచేలా తనకు ఆపరేషన్ కోసం దుస్తులను మార్చి లోనికి తీసుకవచ్చారన్నారు. అప్పుడు వైద్యులు పరీక్షించిన తర్వాత నీ గుండె వేగంగా కొట్టుకుంటుందని, నల్లగొండకు లేదా కోటీకి తీసుకెళ్లాలని సూచించారు. ఇక్కడే కాన్పు చేస్తే ప్రాణాలకు ముప్పు ఉంటుందని, తమ ఉద్యోగాలకు ఎసరు అవుతుందని తేల్చి చెప్పారన్నారు. ఈ విషయాన్ని బయట ఉన్న తల్లి లింగమ్మతో పాటు అమ్మమ్మ, తాత ఇతరులకు చెలియపర్చడంతో భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే సమీపంలో ఉన్న ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రైవేటు ఆస్పత్రిలో తనకు కాన్పు చేయడంతో తాను, తన బిడ్డ క్షేమంగా ఉన్మాన్నారు. గర్బణీ స్త్రీలను దుర్భాష లాడటం, అవమానపర్చడం, అగౌరపర్చడం, వారి సొంత ప్రైవేటే ఆస్పత్రులకు పంపిన సదరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులుపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఎస్ఐ యాదగిరి తెలిపారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

*అనంతగిరి మార్చి 24 ప్రభాత వార్త:*

ఆటోలు అక్రమంగా నాలుగు క్వింటారేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం సోమవారం అనంతగరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల తమ్మరబండ పాలెం గ్రామానికి చెందిన జగన్నాథం నరేష్ బంతి వెంకటలక్షి ్మ అనే ఇరువురు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి వేరే ప్రాంతానికి తరలిస్తున్నారనే సివిల్ సప్లై డిటి సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## కొండమల్లేపల్లిలో నగదు,బంగారం చోరీ

*కొండమల్లేపల్లి,24మార్చి,ప్రభాతవార్త:*



నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోమవారం తెల్లవారు జామున ఓ ఇంట్లో జరిగిన చోరీ ఘటన తీవ్ర ఉత్కంఠతకు దారితీసింది. వివరాల ప్రకారం స్థానిక వాసవి బజార్‌లో విశ్రాంత గ్రంధాల అధికారి గుర్రం వాసుదేవ్ లక్ష్మికాంతమ్మ దంపతులు నివాసముండేవారు. వారికి వివాహమైన ఒక కుమార్తె,ఇద్దరు కుమారులు ఉన్నారు.కాగా కుమార్తె పెద్ద కుమారుడు కుటుంబ కలహాలతో తల్లిదండ్రుల వద్దనే ఉంటున్నారు.గత మూడేళ్ల క్రితం వాసేదేవ్ మృతి చెందడంతో వాసవిబజార్‌లో గల వారి నివాసాన్ని వదిలి వేరే చోట నివాసముంటున్నారు.ఈ క్రమంలో కుమారులకు తెలపకుండా తల్లి లక్ష్మికాంతమ్మ సుమారు 45 తులాల బంగారం,కొంత వెండి,రూ.18వేల నగదును వాసవిబజార్‌లో గత తమ ఇంటిలో బీరువాలో,సెల్ఫ్‌లలో దాచింది. ఇదిలా ఉండగా,సోమవారం ఉదయం ప్రభుత్వ ఆధ్యాపకుడైన చిన్న కుమారుడు మహేష్ పాత ఇంటికి వచ్చి చూడగా,తాళం పగులగొట్టి ఉండటంతో ,వెంటనే తన తల్లికి,అన్నకు సమాచారం ఇవ్వగా,ఘటనా స్థలానికి వచ్చినవారు ఇంట్లో సరిగ్గా చూడకుండానే తమ ఇంట్లో దొంగలు పడి భారీగా బంగారం,నగదు ఎత్తుకెళ్లారని పోలీసులకు సమాచారం ఇచ్చారు.దీంతో ఏఎస్పీ మౌనిక రంగంలోకి దిగి,ఘటనాస్థలాన్ని పరిశీలించడంతోపాటు జాగిలాలను రప్పించి పూర్తిగా ఇంటి పరిసరాలను జల్లెడ పట్టారు.ఈ క్రమంలో ఇంటిలో అక్కడక్కడ దాచిన కొంత 35 తులాల బంగారం,కెజిన్నర వెండి,రూ.8 లక్షల నగదును పోలీసులు గుర్తించారు.వాటిని పోలీసులు స్వాధీనం చేసుకొని విచారణ అనంతరం చట్టం ప్రకారం బాధిత కుటుంబ సభ్యులకు ఇవ్వనున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి వెల్లడించారు.లక్ష్మికాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపనున్నట్లు ఎస్ఐ తెలిపారు.కాగా ఇంకా 10 తులాల బంగారం,రూ.5 లక్షల నగదు కనిపించకపోవడంతో పోలీసులు ఇంటిని తీవ్రంగా సోదా చేయగా, లభించిన బంగారం,నగదుకాకుండా ఇంకా సుమారు 10 తులాల బంగారం,రూ.5 లక్షలు కన్పించడంలేదని వారి చిన్నకుమారుడు మహేష్ తెలిపారు.

## లారీ ఢీకొని ఒకరు మృతి, మరొకరికి గాయాలు

*మిర్యాలగూడ, మార్చి 24 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండల పరిధిలోని అదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన ఇరువురులో ఒకరు మృతి చెందగా, మరొకరు చికిత్స పొందుతున్న ఘటన చోటు చేసుకుంది. మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ మండలం కొత్తపేట గ్రామానికి చెందినదాసరి జానకీరాములు(50), బచ్చు శ్రీనులు ధాన్యాన్ని విక్రయించేందుకు ట్రాక్టర్లో కీర్తి రైస్‌మిల్లు వద్దకు చేరుకున్నారు.సీరియర్‌లో ట్రాక్టర్‌ను నిలిపి సమీపంలోని హోటల్‌లో భోజనం ముగించుకొని రాత్రి సమయంలో తిరిగి బండి వద్దకు వెళ్లే క్రమంలోనార్కట్‌పల్లి–అద్దంకి హైవే దాటుతుండగా హైద్రాబాద్ నుండి గుంటూరు వైపు వెళ్తున్న లారీ బలంగా వెనుక నుండి వారిని ఢీకొట్టడంతోఇరువురు తీవ్రగాయాల పాలయ్యారు. సమీపంలోని రైతులు చికిత్స కోసం 108లో మిర్యాలగూడ ఏరియా అసుపత్రికితరలించగా జానకీరాములు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం పట్టణంలోని ప్రైవేట్ అసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు దాసరి నాగసైదులు ఇచ్చిన ఫిర్యాదుపైలారీని అతివేగంగా, అజాగ్రత్తగా నడిపిన డ్రైవర్ విజయవాడ మొగులూరుకు చెందిన రవిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

*కోదాడ ,మార్చి 24, ప్రభాతవార్త :*



రైతులు పండించిన రబీ పంటకు గిట్టుబాటు ధర కల్పించి, కొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో సూర్యనారాయణకు సోమవారం వినతి పత్రం అందించారు. ఇప్పటికే 10 శాతం పంట పొలాలను రైతులు కోసుకున్నారని, ఇంకా పది రోజులలో 70!! పంటలు కోతకు వస్తాయని వాటిని కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులు రైతుల వద్ద నుండి దండుకుంటున్నారని అన్నారు. దళారులు రైతుల వద్ద నుండి వడ్లను ఎక్కువ కేజీలు వేసుకుంటున్నారని, వాటిని నియంత్రించాలని అన్నారు. తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, కిసాన్ మోర్చా అధ్యక్షులు వేలువోలు చిట్టిబాబు,రైతులు కనగాల శేషగిరి కనగాల పుల్లారావు,మల్లె బోయిన వెంకటేష్ బాబు,సామినేని రమేష్,వంకాయలపాటి లక్ష్మయ్య,సజ్జ వెంకటేశ్వరరావు,వంకాయలపాటి లక్ష్మయ్య,వై రామ్మూర్తి,జి నాగభూషణం,టీవీ గిరి,నవీన్ తదితరు రైతులు పాల్గొన్నారు.

## క్షయ నిర్మూలన పై ఆరోగ్య సిబ్బంది ర్యాలీ

*మునగాల మార్చి 24 ప్రభాతవార్త*



క్షయ నిర్మూలనలో భాగంగా రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భముగా వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం ఉన్నచో, బరువు తగ్గుతున్నచో, అది క్షయ వ్యాధి కావచ్చు అన్నారు. వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు వచ్చి తెమడ పరీక్ష చేయించుకొని అది క్షయ వ్యాధి అయినట్లయితే మందులు వాడవలనని తెలిపారు. క్షయ వ్యాధి మందులు వాడితే తగ్గుతుందని ప్రాణాపాయం ఉండదని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి భాస్కర్ రాజు సూపర్వైజర్ విజయం మా స్టాఫ్ నర్స్ సునీత ల్యాబ్ టెక్నీషియన్ ఫణీంద్ర ఏఎన్ఎంలు పద్మ నరసమ్మ ఆశాలు జ్యోతి, సుధా, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

*కోదాడ, మార్చి 24, ప్రభాతవార్త:*



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 29న సూర్యాపేట జిల్లాలో జరిగే మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని అల్వాల పురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆత్మగౌరవ సభ కరపత్రాన్ని మాల మహానాడు నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని, వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరూ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం కన్వీనర్ గుజ్జు ఆంజనేయులు, నడిగూడెం మండల మాల మహానాడు అధ్యక్షులు కొమ్ము రమేష్, జిల్లా మాల మహానాడు యూత్ అధ్యక్షులు కందుల శ్రీకాంత్, మహిళా నాయకురాలు అరుణ, ఇంద్రజ, వీరబాబు, నాగరాజు, సాయి, లవ కుమార్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

*నడిగూడెం, మార్చి 24, ప్రభాతవార్త:*

నడిగూడెం గ్రామానికి చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు, డివిఎంసిసి టీం



సభ్యులు మునగలేటి వెంకన్న అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులకు డివిఎంసిసి క్రికెట్ క్రీడాకారులు 24 వేల రూపాయల ఆర్థిక సహాయంను అందించారు. జరిగిన దిశ దన కర్మలో మాజీ సర్పంచ్, సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు దున్న సుధాకర్, డివిఎంసిసి వ్యవస్థాపకులు దున్న శ్రీనివాస్ లు క్రీడాకారులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు చక్రవర్తి, దున్న సురేష్, పాతకోట్ల నాగరాజు, పల్లపు నాగేశ్వరరావు, పాతకోట్ల ప్రకాష్, కలకొండ సృజన్, ఏపూరి సుధీర్ కుమార్,దున్నా ప్రవీణ్,పాతకోట్ల రవి, గ్రామస్తులు దున్నా లింగయ్య,వల్లెపు శ్రీను, దేవరంగుల వీరన్న, పల్లపు తిరుమలేష్, కుటుంబ సభ్యులు అజయ్, విజయ్, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## మునగాల లో చలివేంద్రం ప్రారంభం

*మునగాల మార్చి 24 ప్రభాతవార్త*




మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వ ర్యంలో చలివేం ద్రాన్ని తాసిల్దార్ ఆంజనేయులు ప్రారంభించారు. చలివేంద్రాలు ప్రయాణికుల , బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వం ప్రజల దాహార్తిని తీర్చేందుకు గ్రామ గ్రామాన చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేసవి తీవ్రత ఎక్కువ ఉన్నందున ప్రజలు దానికనుగుణంగా ఉదయం సమయం లోనే పనులు ముగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్ కార్యదర్శి చంద్రశేఖర్ అనిత ,వాణి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## బెట్టింగ్ లు పెట్టి మోసపోవద్దు ఎస్సై

*మునగాల మార్చి 24 ప్రభాతవార్త*



ఐపీఎల్ బెట్టింగ్ లు పెట్టి మోసపోవద్దు అని ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు క్రికెట్ మోజులో వేసవి సమయంలో ఖాళీగా ఉండటంతో బెట్టింగ్ లు పెట్టి ఇబ్బందులు పాలు కావద్దని ఆయన సూచించారు. ఆన్లైన్ బెట్టింగ్ ప్రోత్సహించిన పెట్టిన ఉపేక్షి ంచేదిలేదని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో బెట్టింగ్ పెట్టే వారి సమాచారం అందించాలన్నారు .బెట్టింగ్ లతో ఆర్థిక నష్టం తో పాటు మానసికంగా కృంగిపోవడం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందేనన్నారు. దీంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు.ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు గమనించి నడుచుకోవాలన్నారు.



## కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

*మునగాల మార్చి 24 ప్రభాతవార్త*

కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల.జైపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో కోదాడ ఎమ్మెల్యే యన్ పద్మావతి రెడ్డి సహకారంతో యన్ఆర్ఈజీఎస్ నిధులు రూ ఐదు లక్షల రూపాయల వ్యయం తో సీసీ రోడ్లు నిర్మాణ పనులను ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామాని తెలిపారు. పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నలమాద మాల్సూర్, మల్లయ్య, పనస శంకర్, యన్ నరేష్, వెంపటి నర్సయ్య, గౌస్, విజయలక్ష్మి, రమేష్, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్లపై అప్రమత్తంగా ఉండాలి

*అనంతగిరి మార్చి 24 ప్రభాత వార్త:*




యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్, గేమింగ్ యాప్లకు అలవాటు పడి సైబర్ మోసగాళ్ల వల్ల డబ్బులు కోల్పోవద్దని అనంతగిరి సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ అన్నారు.అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడినా,ఆన్లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా,ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత,విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మారి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని తెలిపారు.ఆన్లైన్ బెట్టింగ్, గేమ్స్ ను కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. ఆన్లైన్ గేమింగ్




## కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి



*)నడిగూడెం, మార్చి 24, ప్రభాతవార్త:*

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ ఇచ్చిన హామీలు వెంటనే అమలు జరపాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మార్చి 26న చల్లో కలెక్టరేట్ జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు సోమవారం రేఖ తిరుపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కొచ్చి 15 మాసాలు పూర్తవుతున్న నేటికీ ఏ ఒక్క హామీ అమలు జరగలేదని విమర్శించారు జిల్లా వ్యాప్తంగా గత 20 రోజులుగా సర్వే చేసి సమస్యల పైన తహసిల్దార్కు సమస్యలు విన్నవించినా కనీసం పరిష్కరాలు చెప్పలేదని వారన్నారు గ్రామాల్లో అనేక సమస్యలు ఆపస్కృతం ఉన్నాయని అధికారులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సమస్యల సాధన కోసం మార్చి 26న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వేలాదిగా ప్రజలు దరఖాస్తులతో రావాలని ఆయన పిలుపునిచ్చారు సమస్యల సాధన కోసం జరిగే కలెక్టరేట్ ముట్టడి లో వేలాదిగా ప్రజలు పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మండల కమిటీ సభ్యులకు కోరుట్ల శీను. వీరాంజనేయులు సంపత్ పిచ్చయ్య కేశ గాని భద్రయ్య వీరబోయిన సైదులు ఎస్ కె లతీఫ్ బాబు తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల సమస్యలు పట్టని ప్రభుత్వం

*నడిగూడెం, మార్చి 24, ప్రభాతవార్త:*

కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. అసంఘటితరంగ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వము అరెస్టులకు పాల్పడడం అన్యాయమన్నారు. గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు చెల్లించడంలో జాప్యం జరుగుతుందన్నారు. గ్రామాల్లో అహర్నిశలు పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సర్వీస్ ను క్రమబద్ధీకరించకుండా నిరక్ష్యం చేస్తున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచడం లేదన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు సిఐటి యు పోరాటం చేస్తుందన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

*నడిగూడెం, మార్చ్ 24, ప్రభాతవార్త:*

యాసంగిలో సాగుచేసిన వరి కోతలు ప్రారంభమైనందున గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. కేంద్రాలను సకాలంలో ప్రారంభించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకొని గోడౌన్స్కు తరలించాలని రైతులకు ఇవ్వాల్సిన మద్దతు ధర ప్రకారం పైకాన్ని ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో దాన్యము కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం అవసరమన్నారు. రైతులు మార్కెట్కు తరలించాలంటే సౌకర్యము లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలన్నారు. అధికారులు ఇప్పటినుంచే చర్యలు చేపట్టాలన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

*నడిగూడెం, మార్చి 24, ప్రభాతవార్త:*

జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. సోమవారము ఇంగ్లీష్ పరీక్ష జరిగింది. ఇంగ్లీష్ పరీక్షకు11,897 మంది విద్యార్థులకు11,871 మంది విద్యార్థులు హాజరయ్యారు. నలుగురు ప్రైవేటు అభ్యర్థులకు గాను ఇద్దరు హాజరు కాగా మరో ఇద్దరు హాజరు కాలేదని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ రాధారెడ్డి జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కూడా పరీక్షా కేంద్రాలు తనిఖీ చేశారు.

## సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

*భువనగిరి, మార్చి 24 ప్రభాతవార్త*

: ప్రజావాణిలో వచ్చే ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అధనపు కలెక్టర్ జి. వీరారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఆయన స్వీకరించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 57అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 43, మున్సిపాలిటీ 3, జిల్లా పంచాయతీ శాఖ 3, గ్రామీణాభివృద్ధి శాఖ 2,దేవాదాయ శాఖ , సంక్షేమ , లేబర్, వ్యవసాయ, సోషల్ వెల్ఫేర్,



టీసీ వెల్ఫేర్ లకు ఒక్కొకటి చొప్పున ప్రజల నుంచి అధికారులు అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పూర్ణగిరి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

*భువనగిరి రూరల్ మార్చి24 ప్రభాతవార్త:*



భువనగిరి మండల పరిధిలోని నమాజ్ పల్లి గ్రామంలో గల పూర్ణగిరి శ్రీ సుదర్శన లక్ష్మీ ృనరసింహస్వామి దేవాలయంలో సోమవారం జిల్లా దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి ృ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ గా రావి సురేందర్ రెడ్డి, ధర్మకర్తలుగా పబ్బతి ఉప్పలయ్య, సురపంగ పద్మ నరసింహ, ఎల్లంల జంగయ్య యాదవ్, బత్తిని సుధాకర్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు జ్యోషి పవన్ కుమార్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## టిబి వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

*భువనగిరి రూరల్ మార్చి 24 ప్రభాతవార్త :*




జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం వరల్డ్ టీబి డే సందర్భంగా నవభారత్ యూత్ అసోసియేషన్, నెహ్రూ యువ కేంద్రం సంయుక్తంగా టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్ఎంవో కిరణ్ మాట్లాడుతూ టీబీ వ్యాధి సోకిన వాళ్ళు ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవాళ్లు టీబీ పరీక్ష చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయినట్లయితే ప్రభుత్వ ఆసుపత్రిలో ఇస్తున్న మందులతో పాటు ప్రతి నెల 1000/రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.మందులతో పాటు సరైన పౌష్టికాహారం తీసుకున్నట్లయితే వ్యాధి విముక్తులు అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. అనంతరం రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు, ఈ కార్యక్రమంలో నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్, టీబీ సూపర్వైజర్ గిరి, డ్యూటీ డాక్టర్లు, హాస్పటల్ సిబ్బంది, యూత్ సభ్యులు అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*బీబీనగర్, మార్చి 24 ప్రభాతవార్త:*



వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కొండమడుగు మెట్టు వద్ద సోమవారం 19 సంవత్సరాల నుండి 49 సంవత్సరాల వయసుగల మహిళల్లో రక్తహీనతను గుర్తించేందుకు ఎయిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గౌతమి రామస్వామి, ప్రాజెక్ట్ సైంటిస్ట్ డాక్టర్ ప్రియాంక, మాజీ ఎంపిటిసి కడెం చంద్రశేఖర్ మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు కడెం జంగయ్య, మొలగరం బాల్ నరసింహ్మ, సిహెచ్. మహంకాళి, ఆరోగ్య కార్యకర్తలు విజయ శ్రీ, కృష్ణవేణి, ఆశాలు సునీత, లావణ్య, బాలమణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలి

*రామన్నపేట, మార్చి 24 ప్రభాతవార్త*



ఎండిపోయిన పంట పొలాలకు 30 వేల చొప్పున రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కుమ్మాయిగూడెం గ్రామంలో సోమవారం ఎండిపోయిన పద్ద పొలాలు ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రాష్ట్రంలో అమలు చేయాలని, అలాగే ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువలకు నిధులు కేటాయించి తక్షణమే మరమ్మతులు చేయి ంచి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు. బిజెపి మండలాధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నకరికల్ ఇన్చార్జి నగరికంటే మొగులయ్య, కేక్ కౌన్సిల్ సభ్యులు వనం అంజయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, కొరివి శంకర్ కూరెళ్ళ శీను బొట్టి రమేష్, మల్లికార్జున చారి, గోపగోని అశోక్, గంజి శ్రీనివాస్, రేపాకలింగస్వామి, చాలా చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*రామన్నపేట, మార్చి 24 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 2008, 2009 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం సాయంత్రం ఘనంగా ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరికి ఒకరు ఆనందం వ్యక్తం చేసుకున్నారు .అనంతరం అప్పుడు చదువు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు అన్నమ్మ, ఫాతిమా, గీత, అండాలు, పద్మజ, సృజన కుమారి, అరుణ శ్రీ, లను విద్యార్థులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బండ స్వాతి, రేఖ, శ్రీలత మధుశ్రీ తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలి

*అడ్డగూడూరు, మార్చి 24ప్రభాతవార్త:*

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 50!! రాయితీ పై అందిస్తున్న వ్యవసాయ పరికరాలకు భూమి పట్టా గల మహిళలు రైతులు దరఖాస్తు చేసుకోవాలని సోమవారం ఏవో పాండురంగ చారి పత్రికా ప్రకటన పేర్కొన్నారు.రేటవేటర్స్ 2, హ్యాండ్ స్ప్రేయర్స్ 5, పవర్ స్ప్రేయర్స్ 4, కల్టివేటర్స్, ఎంబి ప్లవ్, డీస్ హారో 3, బండ్ ఫార్మర్ 1 పరికరాలు అందించనున్నట్లు తెలిపారు. అర్హులైన మహిళలు పట్టాదారు పాసుపుస్తకం, 3పాస్ ఫోటోలతో, అప్లికేషన్ ఫారం నింపి ఈనెల 27 వరకు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు.




## లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో నాయకులు ప్రత్యేక పూజలు

*బీబీనగర్, మార్చి 24 ప్రభాతవార్త:*



మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మీ ృ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, రైతుబంధు మండల మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ లు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అరిగే సుదర్శన్, నాయకులు మాదారం రామ్ కుమార్, గొరుకంటి బాలచందర్, పిట్టల అశోక్, వాకిటి బస్వారెడ్డి, జక్కి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా ఖబ్రస్తాన్ నూతన కమిటీ ఎన్నిక

*బీబీనగర్, మార్చి 24 ప్రభాతవార్త*



:కేంద్రంలో ముస్లిం పెద్దల సమక్షంలో ఈద్గా ఖబ్రస్తాన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మొహమ్మద్ కుతుబుద్దీన్(మిట్టు) ఎను ్నకోగా ఉపాధ్యక్షులు ఫసియుద్దిన్, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ మోహిన్, ఉప ప్రధాన కార్యదర్శి మఎ ౼మ్మద్ అస్లమ్ బాసిత్, కోశాధికారి మొఎ ౼మ్మద్ ఖాజా మైనొద్దీన్, సభ్యులు మొహమ్మద్ మిస్బా ఉద్దీన్, మహమ్మద్ రషీద్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మొహమ్మద్ కుతుబుద్దీన్ మాట్లాడుతూ ముస్లిం సోదరుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈద్గా కబ్రస్తాన్ పరిరక్షణ కోసం అందరి సహకారం తీసుకోనున్నట్లు తెలిపారు.



## వీఆర్ఏల వారసుల ముందస్తు అరెస్ట్

*బీబీనగర్ మార్చి 24 ప్రభాతవార్త:*

మండలంలోని పలువురు వీఆర్ఏల వారసులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. 61 సంవత్సరాల పైబడిన వీఆర్ఏల వారసులకు ఉన్న జీవో నెంబర్ 81, 85 ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ముందస్తు అరెస్టు చేసినట్లు వీఆర్ఏ

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**...తహసీల్దార్‌కు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత**



**మర్రిగూడ,24మార్చి,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతున్నా ప్రజలకు ఎన్నికలముందుకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని,తక్షణమే మౌలిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు.సోమవారం మర్రిగూడ మండల కమిటి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,వివిద డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ బి.శ్రీనివాస్‌కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏ పేదవానికి ప్రజా పాలన సంక్షేమ పథకాలు అందలేదని, ధరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదవారిని గుర్తించి ఇండ్లు ,ఇండ్ల స్థలాలు,పెన్షన్లు అందేలా చేయాలని కోరారు. అదేవిదంగా గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,వరి ఎండిపోయిన రైతులకునష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతుభరోసా, రుణమాఫీ, మండలంలో భూసమస్యలను పరిష్కరించాలని, సీలింగ్ . భూములను గుర్తించి నిరుపేదలకు పట్టా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మర్రిగూడ మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు,కొట్టం యాదయ్య, సాల్వోజు రామలింగాచారి,దామెర లక్ష్మి,ఏరుకొండ రాఘవేంద్ర, సిద్దగోని మహేష్, పగిళ్ల మల్లేష్,పాల్గొన్నారు.

# క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ

మర్రిగూడ,24మార్చి,ప్రభాతవార్త:



ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా సోమవారం మర్రిగూడ మండల ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో క్షయవ్యాధిపై ర్యాలీ,స్లోగన్స్ తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెండు వారాలకు పైబడి జర్వం,ఆకలి మందగించడం,బరువు తగ్గడంవంటి లక్షణాలు ఉన్నట్లయితే మర్రిగూడ ఆసుపత్రిలో పరీక్ష చేయించుకోవాలని,వైద్యుల సలహా మేరకు ఉచిత తెమడ పరీక్షలు,ఎక్స్ రే చేయడం జరుగుతుందని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శంకర్ నాయక్ తెలిపారు.అదేవిదంగా వ్యాధి నిర్ధారణ అయినవారికి ఉచితంగా మందులు అందజేయబడతాయని తెలిపారు.ఈ వ్యాధి ముఖ్యంగా షుగర్,బిపి పేషెంట్లకు,హెచ్ఐవి రోగులకు ,రైస్‌మిల్, బొగ్గుల బట్టీలలో ,కాటన్‌మిల్లులోపని చేసేవారికి,60 సంవత్సరాలు పైబడిన వారికి . ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శంకర్ నాయక్, డా.దీపక్, డా.అరుంధతి, డా.విప్లవ,టిబి సూపర్వైజర్లు సైదులు,టిబి నోడల్ అధికారి ప్రేమ్‌కుమార్, ఎల్‌టి బాలమణి, నర్సింగ్ ఆఫీసర్ సత్యనారాయణ,స్టాఫ్‌నర్సులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వంలో ఆలయాలకు మహర్ధశ

**....మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్**



**చింతపల్లి,24మార్చి,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వంలోనే ఆలయాలకు మహర్ధశ వచ్చిందని దేవరకొండ మాజీ శాసన సభ్యులు, నల్లగొండ బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని కుర్మేడు గ్రామంలో శ్రీ ముత్యాలమ్మతల్లి బ్రహ్మోత్సవాల వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు ఆలయ కమిటీ రవీంద్రకుమార్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వంలోనే ఆలయాలకు మహర్ధశ వచ్చిందని,సనాతన హిందూధర్మ పరిరక్షణ కోసం కెసిఆర్ విశేష కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికోసం, పున:నిర్మాణం కోసం బిఆర్‌ఎస్ సర్కార్ కృషి చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి,కుర్మేడు గ్రామ మాజీ ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్,కుర్మేడు పిఎసిఎస్ డైరెక్టర్ అండేకార్ అశోక్, ప్రచార కార్యదర్శి వింజమూరిరవి,బిఆర్‌ఎస్ నాయకులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, దండేటికార్ ప్రసాద్,యాసాని రాజవర్ధన్‌రెడ్డి,నాదిరి శ్రీశైలం, బాదేపల్లి పులిరాజుగౌడ్, ఆకుతోట నర్సింహ, సిమర్ల శ్రీనుయాదవ్, ఆరెకంటిమురళి, పందుల సత్తయ్య, కుంభం రామకృష్ణ,రవి,బొడ్డు శివ,సమీర్, సందీప్, ంద్రకంటి మహేష్,కుర్మేటి వెంకటష్,తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న ...కాసాల నర్సిరెడ్డి

చండూరు రూరల్,24మార్చి,ప్రభాతవార్త:



చండూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలోగల శ్రీ రామలింగేశ్వర స్వామిని సోమవారం ప్రజా గాయకుడు,నల్లగొండ గద్దర్ కాసాల నర్సి రెడ్డి లక్ష్మి దంపతులు దర్శించుకొని స్వామివారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి,ఆలయ చైర్మన్ గుండ్రెడ్డి రమ్యారామలింగారెడ్డి,ధర్మకర్తలు బోయపల్లి రాములుగౌడ్, జిల్లా నరసింహ, కురుపాటి వెంకటమ్మ,కారువంగ నరసింహ శర్మ, ఆలయ అర్చకులు గిరిప్రసాద్ శర్మ,హరిప్రసాద్ శర్మ,తిరుతయ్య శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**...దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి**

**కొండమల్లేపల్లి,24మార్చి,ప్రభాతవార్త:** ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వి నియోగం చేసుకోవాలని కొండమల్లేపల్లి మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని మార్కెట్ యార్డులో ఆశ్రయం అండ్ ఆఫ్ హోప



సహకారంతో మిరాకిల్ వర్కర్స్ పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ డా.కోనేరు ప్రభుదాస్ ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిభిరంలో మాజీ ఎంపిపి పాల్గొని వైద్య సేవలను పరిశీలించి,ప్రజలకు వివిదరకాల వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్న కోనేరు ప్రభుదాస్‌ను అభినందించారు.ఈ వైద్య శిభిరంలో 550 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు,కళ్ల జోళ్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,మాజీ ఉపసర్పంచులు గంధం సురేష్, మంగ్య నాయక్, ఏకులసురేష్,అంకూరి శివ, పాస్టర్లు ఎలిషా, యాదిద్య, సాలేము, రాజు, జకరయ్య, మార్క్, దయాపతి, మధు, యాదయ్య, ప్రవీణ్,వైద్య బృందం, తదితరులు పాల్గొన్నారు.





# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

మునుగోడు,24మార్చి,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ పేద ప్రజలకు అండగా ఉంటుందని నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మునుగోడు మండలంలో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వచ్చిన కళ్యాణ లక్ష్మి చెక్కులను మండలంలో 86మంది లబ్దిదారులకు శ్రీనివాస్‌రెడ్డి సోమవారం పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం పేదల ప్రజలకు అండగా ఉంటూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు.ఇందులో భాగంగా రాష్ట్రంలో ఉన్న ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురాబోతున్న సన్నబియ్యం పంపిణి కార్యక్రమం ఈ నెల 30వ తేదీనుండి ప్రారంభించి ప్రతి రేషన్ కార్డుదారుని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నరేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నరెడ్డి, మాజీ ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్,మాజీ సర్పంచులు జాల వెంకన్న యాదవ్,మిర్యాల వెంకన్న,మాదగోని రాజేష్‌గౌడ్, పాల్వాయి జితేందర్‌రెడ్డి,తాటికొండ సైదులు, గోపగోని పాపయ్య,నడింపల్లి యాదగిరి,ఆరేళ్ల సైదులు,సాగర్ల లింగస్వామి,పందుల భాస్కర్, జిట్టగోని యాదయ్య,నకరికంటి యాదయ్య,జక్కల శీను,దోటి వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

# ఆశాకార్యకర్తల ముందస్తు అరెస్టు సరైందికాదు

**...సిఐటియు**



**మర్రిగూడ,24మార్చి,ప్రభాతవార్త:** ఆరోగ్యశాఖ కమీషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు వెళుతున్న సిఐటియు నాయకులను, ఆశాకార్యకర్తలను అర్థరాత్రి అరెస్టు చేయడం సరైంది కాదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. ధర్నాకు వెళుతున్న ఆశా కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలముందు ఇచ్చిన హామీ ఫిక్స్‌డ్‌వేతనం 18వేలు ఇవ్వకపోవడంతో,అదేవిదంగా తమ పలు సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లడానికి వెళుతుంటే సిఐటియు నాయకులను, ఆశా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అక్రమ అరెస్టులను వెనక్కితీసుకోవాలని అన్నారు. దీనివల్ల ప్రభుత్వానికే నష్టం జరుగుతుందని హెచ్చరించారు .కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మట్టం భాగ్యమ్మ,జంపాలపు సత్తాపల్లె కంసల్య,పొనుగోటి సునీత,లప్పంగి తబిత,కేశగోని మంజుల,తదితరులు ఉన్నారు.

## 2లక్షల రుణమాఫీ రైతులందరికీ వర్తింపజేసి హామీని నిలబెట్టుకోవాలి

### రైబస మాజీ అధ్యక్షుడు భీమిడి చిన్న వెంకట్ రెడ్డి



**చిట్యాల రూరల్, మార్చి 24, ప్రభాతవార్త :** రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ. 2లక్షల రుణమాఫీని రైతులందరికీ వర్తింపజేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని గుండ్రాంపల్లి రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు, సింగిల్విండో మాజీ డైరెక్టర్ భీమిడి చిన్నవెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో రూ.2 లక్షల రుణమాఫీ చేశామని, రూ.2లక్షలకు మించి రుణమాఫీ చేయలేమని స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. స్వయంగా మంత్రి ఇటీవల రెండు లక్షలు పైన ఉన్న రైతులకు కూడా రుణమాఫీని వర్తింపజేస్తామని, రెండు లక్షలు ప్రభుత్వం చెల్లిస్తుందని మిగిలిన మొత్తాన్ని బ్యాంకులకు చెల్లించాలని ప్రకటించారని ఆయన గుర్తుచేశారు. మంత్రి మాట విని అనేకమంది రైతులు రెండు లక్షలపైన ఉన్న మొత్తాన్ని బ్యాంకులకు చెల్లించారని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు రూ. 2లక్షలకు మించి రుణమాఫీ చేయ లేమంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. రైతులు నష్టాల ఊబిలో కూరుకుని అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ 50 శాతం మందికి చేసి అందరికీ చేశామని ప్రకటనలు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం హామీలను విస్మరిస్తున్న కారణంగా నమ్మకం లేక రుణాలు తీసుకున్న రైతులు ఆత్మ హత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఆత్మహత్యలు నివారించాలంటే ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు పూర్తి స్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేసి మాట నిలుపుకోవాలని, రైతు భరోసాను వారి ఖాతాల్లో వెంటనే జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అగ్నిగుండాల ఘట్టం.. నిగ్రహానికి నిదర్శనం!!

### నేడే అగ్నిగుండాలు, పెద్దరథోత్సవం

**చిట్యాల రూరల్, మార్చి 24, ప్రభాతవార్త** :సర్వ దుఃఖాలకు మూలమైన అరి షడ్వర్గాలు (కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాశ్చర్యం) దహించి వేసి ప్రశాంత జీవితాన్ని సిద్ధింపచేసే అగ్నిగుండాల ప్రవేశ కార్యక్రమం నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామ శివారులోని శ్రీ రామలింగేశ్వర స్వామి గుట్ట వద్ద సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నారు. వారం రోజుల పాటు జరిగే రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలలో ఇది ప్రధాన ఘట్టం అవుతుంది. ప్రతి సంవత్స రం ఫాల్గుణ మాసం బహుళ ఏకాదశి రోజున ఈ వేడుకను ఆలయ వర్గాలు నిర్వహిస్తాయి.

### శైవక్షేత్రాల్లో విశిష్టమైన తంతు

పరమేశ్వరుడు లేకుండా దక్షుడు నిర్వహిస్తున్న యజ్ఞాన్ని ధ్వంసం చేయడమే అగ్నిగుండం అని దేవస్థానం అర్చకులు రాగిచెడు జయంత్ కుమార్ శర్మ పేర్కొన్నారు. శైవక్షేత్రాల్లో అత్యంత వైభవంగా జరిగే ఈ తంతుకు ఎంతో విశిష్టత ఉంది. శివం అంటే మంగళ కరం(క్షేమం). అంటే శివుడు లేని యజ్ఞం సత్ఫలితాలనివ్వదు. చెడు గుణాలైన అరిషడ్వర్గాలను దహించి వేస్తుందని భావించి భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేస్తారు. రామాయణ పురాణగాథ ప్రకారం సీతాదేవి తన పాతివ్రత్య నిరూపణకు అగ్ని ప్రవేశం చేసింది. దేన్నయినా కాల్చి బూడిద చేసే అగ్ని తొక్కడానికి ఎంతో నిగ్రహం, ధైర్యం కావాలి. రామలింగేశ్వర స్వామిని తలచుకుంటూ భక్తులు అలవోకగా అగ్నిగుండ ప్రవేశం చేస్తారు.

### పూజల అనంతరం అగ్నిగుండం ప్రవేశం

అగ్నిగుండాల తయారీకి క్వింటాళ్ల కొద్ది సమిధలను కాలుస్తారు. మోదుగ, సండ్ర, మేడి, రావి, గంధం కర్రలను ఇందులో వినియోగిస్తారు. మంగళవారం (మార్చి 25) అర్ధరాత్రి 12 గంటలకు కర్రలకు నిప్పు పెడతారు. బుధవారం (మార్చి 26) తెల్లవారుజామున 2గంటల వరకు ఎర్రని నిప్పు కణికలు తయారవుతాయి. వాటిని 8 ఫీట్ల పొడవు, 11 ఫీట్ల వెడల్పుగా పరుస్తారు. అనంతరం స్వామివారి ఉత్సవ



విగ్రహాలను తీసుకొచ్చి, వీరముష్టి వారితో అగ్నిగుండాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉత్సవ విగ్రహాలతో పాటు వీరముష్టిలు ముందుగా అగ్ని గుండం దాటుతారు. తర్వాత పూనకాలతో ఊగిపోతున్న భక్తులు అగ్నిగుండం దాటుతారు. అనంతరం అందరూ స్వామివారిని దర్శించుకుంటారు.

### నేటి కార్యక్రమాలు...

- మార్చి 25 మంగళవారం సాయంత్రం 6 గంటల నుండి ఫలహారపు బండ్లు, దీపారాధన
- సాయంత్రం 7గంటలకు శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించుట
- రాత్రి 12 గంటలకు అగ్ని ప్రజ్వలనం
- 26 బుధవారం తెల్లవారుజామున 2 గంటల తర్వాత అగ్నిగుండ ప్రవేశం
- అనంతరం కుంభాభిషేకం, పెద్ద రథోత్సవం నిర్వహించనున్నారు.




## అధిక చార్జీలు తీసుకుంటున్న మీ సేవ కేంద్రాలపై తగు చర్యలు తీసుకోవాలి

### అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో తహసిల్దార్ కి మోమోరండం అందించిన నాయకులు



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 24** నకిరేకల్ పట్టణ కేంద్రంలోని మీసేవ కేంద్రాల పై తగు విచారణ జరిపి తనికిలు నిర్వహించి సరైన సేవలును అందిచని మీసేవ కేంద్రాలను లైసెన్స్ రద్దు చేసి నిరుద్యోగ యువతకు అవకాశం ఇవ్వాలని, అన్ని కేంద్రాలలో మీసేవ సర్విసులు అందించి, అధిక చార్జి వసూళ్ళను అరికట్టాలని, ఎక్కువ రుసుము తీసుకుంటున్న వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని కోరుతూ నకిరేకల్ పట్టణ అ ఖిలపక్షల పార్టిలు కలిసి నకిరేకల్ లీశివీ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నకిరేకల్ టౌన్ పార్టి అధ్యక్షులు పల్స శ్రీనివాస్ గౌడ్, గిదీశి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి యాతాకుల అంజయ్య , తీళీశి నకిరేకల్ ఇంచార్జి కాన్షి రామ్ , దిశిలీ పార్టి వంటేపక జమదగ్ని, మరియు పట్టణ నాయకులు సైదులు అంజయ్య, వేణు , నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## గంగ దేవమ్మ పండుగ పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు దైద రవీందర్

*కేతేపల్లి( నకిరేకల్) ప్రభాతవార్త మార్చి 24*



కేతేపల్లి మండలం భీమారం గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మట్టిపల్లి వీరయ్య యాదవ్ నిర్వహించిన గంగ దేవమ్మకు ముక్కు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొదైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి భీమారం తాజా మాజీ ఎంపిటిసి బడుగుల రవీందర్ యాదవ్ భీమవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ బడుగుల చంద్రశేఖర్ యాదవ్ ప్రవీణ్ కీసరి శ్రీనివాస్ రవి బడుగుల చందన్ భార్గవ్ లింగస్వామి వెంకటేష్ నాగరాజు చిన్న నాగయ్య ప్రశాంత్ సుజిత్ నాగచైతన్య తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

*చిట్యాల రూరల్, మార్చి 24, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ శివారులోని శ్రీరామలింగేశ్వర స్వామి గుట్ట వద్ద బ్రహ్మోత్స వాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కార్యక్రమాలలో భాగంగా మూడో రోజు సోమవారం ఆలయ అర్చకుడు రాగిచెడు జయంత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య రుద్రహోమం, భక్తాంజనేయ స్వామికి అభిషేకం, కలశస్థాపన, బస్వముద్ద, పార్వతి పరమేశ్వరులకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన, అమ్మవారికి కుంకుమార్చానలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. అనంతరం ఉత్స వ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్న సంతార్పణ చేశారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ బండ లింగస్వామి మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి కృపతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ శాంతులు నెలకొనాలని ఆకాంకించారు. రాత్రి 12గంటలకు పార్వతి పరమేశ్వరుల కల్యాణం అనంతరం చిన్న రథోత్స వము నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఆధ్యాత్మిక మార్గంతో మానసిక ప్రశాంత!!

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల రూరల్, మార్చి 24, ప్రభాతవార్త :** ఆధ్యాత్మికతను అలవర్చుకుని భక్తిభావంలో పయనిస్తే ఒత్తిళ్ల నుంచి ఉపశమనం పొందడంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామంలో నూతన నిర్మించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మతల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన, కల్యాణ మహోత్స వాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొని ఎల్లమ్మతల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి అయనకు ఎల్లమ్మ తల్లి ఆశీస్సు లు అందజేశారు. ఈసందర్భంగా నిర్వాహకులు, నాయకులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచి అంతటి వెంకటేష్, సింగిల్విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సి ంహా, అంతటి నర్సి ంహా గౌడ్, అంతటి శ్రీహరి, బూరుగు సత్తయ్య, అంతటి నర్సి ంహా, అంతటి దేవేందర్, వరికుప్పల భిక్షపతి, కాటం సత్తయ్య, చింతకింది వెంకటేష్, బండ అంజయ్య, చెరుకు స్వామి, గోపగోని నర్సి ంహా తదితరులు పాల్గొన్నారు.

## పార్వతమ్మకు నివాళులు అర్పించిన నాయకులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 24*



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన బొడ్డు వెంకన్న గౌడ్ తల్లి పార్వతమ్మ(మునుగోడు) అనారోగ్య కారణంగా అకాల మరణం చెందారు.సోమవారం నకిరేకల్ యువనాయకులు చిరుమర్తి మనోజ్ ఆమె పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.




# రైతులు ఎల్లప్పుడూ వరినే వేయకుండా ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

**రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





**ప్రభాతవార్త :తిప్పర్తి** రైతులువరి పంట కాకుండా ప్రత్యామ్నాయ వంటలు వెయ్యాలని అన్నారు. వరిలో సన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలని చెప్పారు.ఈ ఉగాది నుండి రాష్ట్ర ప్రభుత్వం చౌకధర దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నదని, హుజూర్నగర్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని వెల డించారు. వచ్చే సంవత్సరం సన్నధాన్యాన్ని అధిక మొత్తంలో పండించాలని ఆయన రైతులకు సూచిం చారు. సోమవారం నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రబీ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం తిప్పర్తి పిఎసిఎస్ ద్వారా సుమారు 75000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రప్రభుత్వం సన్న ధాన్యం పండించిన రైతులకు 2320 రూపాయల మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని చెప్పారు . కాలువల మరమ్మతు చేయించడం, నాగార్జునసాగర్ తో పాటు, ఉదయ సముద్రం ద్వారా 2 పంటలకు నీరు విడుదల చేయడం వల్ల సాగునీటి విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల లోపు రుణమాఫీ చేసిందని, ప్రత్యేకించి తిప్పర్తి జంక్షన్ ను అభివృద్ధి చేయడంతో పాటు, రోడ్లు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రజల సమస్య లను తీర్చేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వ హించడమే కాకుండా, జిల్లా కలెక్టర్ ప్రత్యేకించి వయో వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక ప్రజావాణి నిర్వహిస్తున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని తూర్పారబట్టే యంత్రాలు,తేమ కొలిచే యంత్రాలు,అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, రైతులు నాణ్యతా ప్రమాణా లతో ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనులను ప్రారంభించి పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధాన్యాన్ని ఆరబెట్టి, శుభ్రం చేసుకుని కొనుగోలు కేంద్రాలకు తేవాలని రైతులకు సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకో వాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల విభాగానికి తెలియ జేయా లన్నారు. ధాన్యం కొనుగోలు లో అక్రమాలను అరికట్టేందుకు ఇంటిగ్రేటెడ్ ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు సన్న ధాన్యం పండించడంపై దృష్టి పెట్టాలని కోరారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, తదితరులు మాట్లాడారు. డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, పాశం నరేష్. బద్దం సుధీర్ . పాదూరి శ్రీనివాస్ రెడ్డి . పల్లె ఎల్లయ్య . గుండు శ్రీనివాస్ గౌడ్ .ప్రశాంత్ . అంబేద్కర్ .ఎస్కె అలీ. ఆనంద్ . మాతంగి శోభన్ బాబు .ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 24** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సోమవారం సుమారు 100 మంది సమస్యల పరిష్కారం నిమిత్తం దరఖాస్తులు సమర్పించారు. ఈ దరఖాస్తులలో ఏప్పటిలాగే వ్యక్తిగత సమస్యలు ,భూ సమస్యలు, పెన్షన్ మంజూరి, ఉద్యోగ ,ఉపాధి అవకాశాలపై వచ్చాయి . దరఖాస్తుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.ప్రజావాణి దరఖాస్తులు అన్ని స్థాయిలలో జాప్యం లేకుండా పరిష్కరించాలని అన్నారు. ఒకవేళ సమస్య పరిష్కారం కానట్లయితే స్పష్టంగా ఫిర్యాదు దారుకి తెలియజేయాలని చెప్పారు. "దర్తీ ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్" పథకం కింద తిరుమలగిరి సాగర్ మండలం, రంగుండ్ల తండాలో మౌలిక వసతుల కల్పనకై గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సి ందిగా ఇదివరకే ఆదేశించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా రంగుండ్ల తాండలో జల్ జీవన్ కింద పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా 10 మీటర్ల లోతున వాన నీటి కట్టడాలను చేపట్టాలని, గ్రామంలో అన్ని ప్రభుత్వ సంస్థల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, 10 హెచ్ పి సోలార్ పంప్ ఏర్పాటు చేయాలని, పబ్లిక్ టాప్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని , ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ నిర్మాణం, లైబ్రరీ, స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఎం ఎస్ ఎం ఈ కింద ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేయాలని, చేపలు పట్టుకునేందుకు ఒక ఎకరం స్థలంలో డేమాన్స్ట్రేషన్ బ్లాక్ ఏర్పాటు చేయాలని, ఉద్యాన పంటల కింద సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ వంటివి ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రంగుండ్ల లో చేపట్టే పనులు ఇతర గిరిజన గ్రామాలలో చేపట్టే విధంగా మోడల్ గా నిలవాలని చెప్పారు. 52 గిరిజన గ్రామాలలో ఈ పథకాన్ని అమలు చేసేందుకు అవకాశం ఉందని ఆమె తెలిపారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఇతర అధికారులు ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు .

# ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

**గడిచిన సంవత్సర కాలంలో వివిద కేసుల్లో ఒకరికి ఉరి శిక్ష, 17 మందికి జీవిత ఖైదు**

**నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ లకు, సి.డి.ఓలకు ప్రశంసా పత్రాలు**




**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 24** కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడే విధంగా చేసినప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయనీ ఇందుకు గాను ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని జిల్లా యస్.పి అన్నారు.జిల్లా పోలీస్ కార్యా లయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ లకు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ లకి ఏర్పాటు చేసిన అభినందన సభ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి కేసుల్లో నిందితులకు దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా పని చేయాలని అన్నారు. కోర్టు అధికారులు, ప్రాసిక్యూటర్ల సమన్వయంతో న్యాయ సలహాలు ఆడిగి పని చేయలని అన్నారు. కేసు తుది దశలో సాక్షులను, నిందితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని అన్నారు. నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయడంలో సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారితో పాటు కోర్టు డ్యూటీ సిబ్బందికి చాలా బాధ్యత ఉంటుందని చెప్పారు. కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, తద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని అన్నారు. గడిసిన సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా వివిధ కేసులలో ఒక్కరికీ ఉరిశిక్ష పడగా 17 మందికి జీవిత ఖైదు విధించడం అభినందనీయం అని అన్నారు.ఈ సందర్భంగా నింది తులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన ప్రాసిక్యూటర్ లకు మరియు కోర్టు డ్యూటీ అధికారులకు జిల్లా యస్.పి అభిందినందించి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు శ్రీవాణి, అఖిల, వెంకటేశ్వర్లు, జవహర్ లాల్, రంజిత్ కుమార్, డిసిఆర్బి సిఐ శ్రీను నాయక్, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలి

**పోలీసు గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 24** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

# పల్లె సీమల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం:

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



**కట్టంగూర్, మార్చి 24, ప్రభాతవార్త** పల్లెసీమల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం మండలం లోని పామనుగుండ్లలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.15లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి అధిక నిధులు తెచ్చి దశలవారీగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాశ్రావు, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ్మ, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బండారు కృష్ణ, గుండు పరమేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి జయసుధ, మాజీ సర్పంచ్ కొరివి యాదగిరి, కుంభం అనిల్రెడ్డి, కనుకుల ధర్మారెడ్డి, మిట్టపల్లి శివ, రెడ్డిపల్లి స్వామి, మర్రి రాజు, వెంకట్రెడ్డి పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు.



*కోదాడ, మార్చ్ 24, ప్రభాతవార్త:*
మతసామరస్యానికి ప్రతీకలు ఇఫ్తార్ విందులని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ ్మనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం శ్రీరంగాపురం లో గల మసీదులో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు మాజీ మున్సి పల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు ఇఫ్తార్ విందును పార్టీ నాయకు లతో కలిసి ప్రారంభించారు. ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలని అల్లా ఆశీస్సు లు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.. ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి రంజాన్ పండుగకు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్న కందులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సి లర్లు గంధం యాదగిరి, కోటిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లు వెంకట్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, వనపర్తి రామయ్య, చిత్తలూరి శివయ్య, కొండల్ రెడ్డి, బొజ్జమియా, ధావల్, కందుల వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జిపై ఏర్పడ్డ గుంత

## - ప్రమాదం జరిగితే తప్ప పట్టించుకోరా...?

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 24 ప్రభాతవార్త*
హుజూర్‌నగర్ నుంచి వేపలసింగారం, మేళ్లచెరువు,





చింతలపాలెంతోపాటు ఇతర గ్రామాలకు, పులిచింతల ప్రాజెక్ట్‌కు వెళ్లే హుజూర్‌నగర్– మేళ్లచెరువు రహదారిలో ఎన్ఎస్పీ కెనాల్ మీద ఉన్న బ్రిడ్జి శిధిలావస్థకు చేరి పెద్ద గుంత ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా ఆర్అండ్‌బి అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆ యా గ్రామాల ప్రజలు, ప్రయాణీకులు, వాహనదారులు వాపోతున్నారు. నిత్యం వేలాది వాహనాలతో రద్దీగా ఉండే ఈ రహదారి గుండానే పలు సిమెంట్ ఫ్యాక్టరీ ల భారీ వాహనాలు, ధాన్య ం లారీలు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసి బస్సు లు, అలాగే పులిచింతల పర్యటనతోపాటు మేళ్లచెరువులో ఉన్న ప్రముఖ శివాలయందర్శనార్థం వచ్చే ఇతర ప్రాంతాల పర్యాటకుల వాహనాలు వెళ్లడానికి ఈ రహదారి కీలకం కావడం వల్ల ఎప్పు ్వడు ఏ ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరుగుతుందని ప్రజలు, ప్రయాణీకులు క్షణం క్షణం భయం భయంగా ఈ రహదారి గుండా ప్రయాణిస్తున ్న పరిస్తితులు ఉన్నాయి. ఈ రహదారి నిరి ్మంచినపుడు నిజాం కాలం నాటి ఈ బ్రిడ్జి పూర్తిగా శిధిలమై ఎప్పు ్వడు కూలుతుందో చెప్పలేని పరిస్థితి ఉంది. రా ష్ట్రంలో ముఖ్యమైన మంత్రి పదవి ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గంలో ఉన్న ఈ ప్రాంతంలో ఎన్నో రహదారులను నిర్మిస్తున్నా అధికారులు బ్రిడ్జిని నిర్మించే విషయంలో వైఫల్యం చెందటం పట్ల ప్రజలు, ప్రయాణీకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. అనుకోని ప్రమాదం జరిగి బ్రిడ్జి కూలితే ప్రాణనష్టం ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున అధికారులు వెంటనే ఈ బ్రిడ్జిని పూర్తిగా తొలగించి నూతన బ్రిడ్జ్ని ఏర్పాటు చేసి రహదారి ప్రయాణం ప్రమాదాన్ని నివారించాలని కోరుతున్నారు.

## తెలంగాణ చరిత్రను తెలిపే సినిమా దొడ్డి కొమరయ్య: దర్శకుడు సేనాపతి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 24 ప్రభాతవార్త*
నాటి నైజాం పాలనలో దొరల దాష్టీకానికి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ చరిత్రను తెలియజేసే సినిమా దొడ్డి కొమరయ్య అని దర్శకుడు సేనాపతి అన్నారు. సోమవారం ఇక్కడ సినిమా పోస్టర్‌ను ఆవిష ్కరించి మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య పోరాట చరిత్రను ఈ ప్రాంతం వారికి తెలియ జేయాలని చిత్రాన్ని నిర్మించాలని ముందుకు వచ్చినట్లు తెలిపారు. తెలంగాణలోని 33 జిల్లాలకు చెందిన ఎంతో మంది కళాకారులను ఈసినిమాలో అవకాశం కల్పించినట్లు అన్నారు. ఇప్పటికే కొంత సినిమా షూటింగ్ ప్రారంభమైందని త్వరలో సూర్యాపేటలో సినిమా పోస్టర్ ఆవిష్కరణ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిల్ప శ్రీనివాస్, గూడెపు దీప, కొట్టు బాబు, ధూళిపాల శ్రీనివాస్, చేపూరి నర్సి ంహాచారి, బొడ్డు గోవిందరావు, మిడిసినమెట్ల సైదులు, పాలెల్లి

## శ్రమదానం చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



*గరిడేపల్లి, మార్చి 24, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని రాయని గూడెం జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల ఆవరణను సోమవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానం చేసి శుభ్రం చేశారు. హుజూర్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విభాగం 1 స్పెషల్ క్యాంపు లో భాగంగా రెండవ రోజు ప్రభుత్వ పాఠశాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి చుట్టుపక్కల ఉన్న పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నాగార్జున మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండటం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ప్రజల ఆరోగ్యం బాగుంటుందని ఆయన తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో జిల్లా పరిషత్ రాయని గూడెం పాఠశాల హెడ్మాస్టర్ నాగమణి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వ్యర్థాలకు వ్యతిరేకంగా విద్యార్థుల ర్యాలీ




*గరిడేపల్లి, మార్చి 24, ప్రభాతవార్త :*
మండలంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు సోమవారం వ్యర్థాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. మోడల్ పాఠశాల ఆవరణలో, చుట్టుపక్కల ప్రాంతంలో వ్యర్థాలను వేస్తున్నారని విద్యార్థులు తెలిపారు. పాఠశాలకు సమీపంలో ఉన్న స్థానికులు తమ ఇంటి చెత్తను ఇతర వ్యర్థాలను పాఠశాల ఆవరణలో వేస్తున్నారని విద్యార్థులు తెలిపారు. జాతీయ సేవ పథకంలో భాగంగా పౌర సమాజానికి అవగాహన కలిగే విధంగా ర్యాలీ నిర్వహించినట్లు విద్యార్థులు తెలిపారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని గ్రామ ప్రజలను విద్యార్థులు కోరారు. కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జంపాల ప్రసన్నకుమారి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చిన్న బాలయ్య, ఉపాధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి, రమేష్, నాగుల మీరా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయరహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత



*హుజూర్‌నగర్ రూరల్,మార్చి24, ప్రభాతవార్త:*
క్షయరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లింగగిరి పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ యశ్వంత్ అన్నారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం లింగగిరి పిహెచ్‌సి ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గుతో భాధపడుతున్నవారు , రాత్రివేళలో మాత్రమే జ్వరంరావడం, బరువుతగ్గటం, కళ్లే లో రక్త జీరలు కనపడినట్లయితే క్షయ వ్యాధిగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాలని చెప్పారు. పరీక్షల్లో క్షయవ్యాధి నిర్ధారణ అయితే రోగికి ఉచితంగా మందుల తో పాటు పోషకాహారం కొరకు పారితోషకము అందిస్తున్నట్లు తెలిపారు. క్షయరోగి నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే సంవత్సరానికి ఆ ప్రాంతంలో ని 15 మందికి వ్యాధిని వ్యాప్తి చేసే అవకాశం ఉందని చెప్పారు . క్షయ లక్షణాలతో ఎవరినైనా గుర్తిస్తే సమీప ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ నూర్జహాన్ బేగం, సూపర్‌వైజర్ పద్మ, ల్యాబ్‌టెక్నీషియన్ రమేష్, నర్సి ంగ్ ఆఫీసర్లు మరియమ్మ యరగాని శివ, ఫార్మసిస్ట్ సంతోషి, ఏఎన్ఎంలు లలిత, ప్రశాంతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశాల ముందస్తు అరెస్టు



*నడిగూడెం, మార్చి 24, ప్రభాతవార్త:*
సమస్యల సాధన కోసం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న ఆశా కార్యకర్తలను సోమవారం ముందస్తు అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించడం అన్యాయమని ఆశా కార్యకర్తలు సైదమ్మ, లక్ష్మి ్మ లు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిరక్ష ్యం వహిస్తున్నారని, ఆశలతో వెట్టి చాకిరి చేపిస్తూ పనికి తగ్గ వేతనం చెల్లించడం లేదని, ప్రభుత్వం ఆశా లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో సునీత, శ్రీలక్షి ్మ ఉన్నారు.

## చైతన్య (టెక్నో) పాఠశాల పై చర్యలు తీసుకోవాలి



*హుజూర్ నగర్ టౌన్, మార్చి 24, ప్రభాత వార్త :*
హుజూర్ నగర్ పట్టణంలో శ్రీ చైతన్య (టెక్నో) పాఠశాల నడపబడుతున్న బిల్డింగ్ కి కేటగిరి2 లో గరిష్టంగా ఒక కిలో వాట్ కరెంటు ను వాడుకునే సామర్థ్యానికి అనుమతి తీసుకుని అనధికారికంగా అంతకుమించి కరెంట్ ను నిబంధనలకు విరుద్ధంగా అధికంగా వాడుతున్న శ్రీ చైతన్య ( టెక్నో )పాఠశాల పై తగిన చర్యలు తీసుకొని జరిమానా విధించాలని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు సోమగాని నరేందర్ గౌడ్ అన్నారు. సోమవారం హుజూర్నగర్ విద్యుత్ శాఖ ఏ ఈ రాంప్రసాద్ ని నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, విద్యుత్ సర్వీస్ నెంబర్: 4290111084 మరియు యూనిక్ (గీళిది వ్ని) సర్వీస్ నెంబర్ 107478169 గల విద్యుత్తు సర్వీస్ కనెక్షన్ ను ఒక కిలో వాట్ కు విద్యుత్ శాఖ నుంచి అనుమతి తీసుకొని గరిష్టంగా నెలలో ఒక కిలోవాట్ కరెంట్ ఉపయోగించుకోవాల్సి ఉండగా సద రు పాఠశాల గత డిసెంబర్ 2024 లో 4.24 కిలో వాట్స్, అలాగే జనవరి 2025 లో 4.86 కిలో వాట్స్, ఫిబ్రవరి నెలలో 6.04 కిలో వాట్స్ విద్యుత్ ను అనధికారికంగా ఉపయోగించుకొని చౌర్యానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. చైతన్య ( టెక్నో) స్కూల్ పై తగు శాఖప రమైన విజిలెన్స్ విచారణ చేసి చర్యలతో పాటు జరిమాన విధించా లని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా కళాకారుడు బాదే నరసయ్య సామాజిక కార్యకర్తలు ఠాగూర్, లింగం కృష్ణ, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరిగే స్థలాల పరిశీలన

*గరిడేపల్లి, మార్చి 24, ప్రభాతవార్త*
:జాతీయ రహదారి 167 పై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల స్థలాలను గుర్తించి వాటి నివారణ చర్యలు చేపట్టడంపై అధ్యయనం చేస్తున్నట్లు జిల్లా రోడ్డు రవాణా అధికారి సురేష్ రెడ్డి తెలిపారు. మండలంలోని అప్పనపేట స్టేజి, అబ్బిరెడ్డిగూడెం క్రాస్ రోడ్డు వద్ద నేషనల్ హైవే 167 ప్రధాన రహదారిపై తరచూ జరిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఆయన



నేషనల్ హైవే ఏఈ నవీన్, ఎస్సై చలికంటి నరేష్ తో కలిసి సోమవారం ప్రమాదప్రాంతాలను పరిశీలించారు. ప్రమాదాలకు దారి తీసే ప్రధాన కారణాలను వారు అధ్యయనం చేశారు. అధిక వేగం, అశ్రద్ధగా వాహనాలు నడపడం, రహదారి మలుపులు, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వంటి అంశాలను వారు విశ్లేషించారు., ప్రమాదాలు తగ్గించేందుకు తీసుకోవాల్సి న నివారణ చర్యలపై చర్చించారు. వాహనదారులకు అవగాహన కల్పించేందుకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, రహదారి సరైనంగా కనిపించేలా లైటింగ్ ఏర్పాట్లు చేయడం, వేగ నియంత్రణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్యల పై అధికారులు చర్చించారు. రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు ప్రమాదాలను నివారించేందుకు అధికారులకు ప్రజాప్రతినిధులు ప్రజలు నాయకులు సహకరించాలని కోరారు. పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు

# మున్సిపాలిటీలో సమస్యలను పరిష్కరించాలి

### పేదల సమస్యలకు పరిష్కారం చూపాలి

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 24, ప్రభాత వార్త :*
హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధి లోని అన్ని వార్డులలో నెలకొన్న మౌలి క సమస్యలు పరిష్కరించి ఆ వార్డులో ఉన్న పేద ప్రజల సమస్యలకు ప్రభు త్వం పరిష్కారం చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగార పు పాండు అన్నారు. సోమవారం పట్ట ణ మున్సి పల్ కార్యాలయం ముందు సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకట రెడ్డి అధ్యక్షతన జరిగిన ధర్నా లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 12 నుండి 23 వరకు సిపిఎం ప్ర జా సమస్యల పరిష్కార పోరుబాట భాగంగా పట్టణంలో అనేక వార్డుల లో పార్టీ నాయకులు పర్యటించి అనేక సమస్యలు తెలుసు కోవడం జరిగింద న్నారు. పట్టణంలో అన్ని వార్డులలో డ్రైనేజీ, రహదారుల సమస్య, మిషన్ భగీరథ పైపుల గుంతలు, సక్రమంగా నీళ్ల రాకపోవడం అర్హులకు పింఛన్లు, రేషన్ కార్డులు లేకపోవడం వంటి సమస్యలు గుర్తించడం జరిగిందన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న ఆరు గ్యారెంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు.



ముఖ్యంగా ఒక టో వార్డు పరిధిలో దద్దనాల చెరువు కాలనీ ప్రజల సమస్యలు పరిష్కరించా లన్నారు. రామస్వామి గట్టు వద్ద నిర్మా ణం పూర్తి కావచ్చిన ఇండ్లను అర్హులైన పేదలకు ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా నిజాయితీ గా పారదర్శకంగా అందించాలన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఇంటి స్థలం ఉన్న ప్రతి పేదవా డికి ఇల్లు నిర్మించేందుకు ఇస్తానన్న డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పథకం ఈ నెల 30న ప్రారంభించబో తుందని, కొత్తగా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు దారులు అందరికీ కార్డులు వెంటనే ఇవ్వాలన్నారు. ఈనెల 26న సూర్యా పేట జిల్లా కలెక్టర్ కార్యాల యం ముందు పేదల సమస్యల పరి ష్కారానికి జరిగే మహాధర్నాను జయ ప్రదం చేయాలని



పిలుపునిచ్చారు అనంతరం కమిషనర్ కే. శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, వట్టేపు సైదులు, మండల కార్య దర్శి పోసన బోయి న హుస్సేన్, సిఐ టియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, ఎలక సోమయ్య గౌడ్, పాశం వెంకట నారాయణ, తు మ్మకొమ్మ యెనా, చ్నిన్న వీరమల్లు, రేపాకుల మురళి పాశం వెంకటనా రాయణ తురక వీరయ్య, రేపాకుల వీరస్వామి పాశం వీరబాబు, కిషోర్, వెంకటేష్ నాయక్, ముసిని శంభయ్య పంగా వెంకటి, దుగ్గి వేణు చింతకాయల పర్వతాలు, ఇంటి తిరు పయ్య, బత్తిని అక్కమ్మ, తురక మట్ట మ్మ, బుద్ధి ప్రియాంక రేపాకుల వెంక న్న, వట్టికూటి నాగేశ్వరరావు వట్టి కూటి విజయ్, షేక్ అహ్మద్, తురక విజ య్, దుర్గా వడ్డాణపు రమ, దుగ్గి మ మత, ఇందిరాల నాగలక్ష్మి ్మ తదిత రులు పాల్గొన్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలి

*'నేరేడుచర్ల మార్చి 24 ప్రభాతవార్త*
ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయాన్ని స్పీకర్ త్వరితగతిన ప్రకటించాలని బి ఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు కోరారు, ఆయన సోమవారం ాోమాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాలను గౌరవించి, తెలంగాణ ప్రజలు దేవాలయంగా భావించే రాష్ట్ర శాసనసభకి స్పీకర్ రాజ్యాంగ విలువలు పాటించి, పార్టీ పిరాయించిన ఎమ్మెల్యే లపై వేటు వేసి తమ చారిత్రాత్మక నిర్ణయాన్నీ భవిష్యత్ తరాలకు పునాది వేయ్యాలనీ కోరారు



ఇటీవల కేరళ హైకోర్టు కూడా పార్టీ ఫిరాయింపులపై స్పందిస్తూ పార్టీ మారాలనుకునే ఎమ్మెల్యేలు రాజీనామా చేసి తిరిగి ఎన్నికలకు వెళ్లాలని సూచించిందని అన్నారు, స్పీకర్ జాప్యంచేయకుండా నిర్ణయాన్ని ప్రకటించాలని కోరారుఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ లంకెపల్లి నాగార్జున, బి. ఆర్. ఎస్ పార్టీ నియోజకవర్గ ఎస్ టి సెల్ అధ్యక్షులు లావుడ్య శ్రీను నాయక్, ఉమ్మడి నల్లగొండ జిల్లా సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, నేరేడుచర్ల చర్ల పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రాజేష్, బి. ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఇంజమూరి రాములు, మండల సోషల్ మీడియా సభ్యులు కొత్త నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన సాంకేతిక విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలి

*గరిడేపల్లి, మార్చి 24, ప్రభాతవార్త :*
ఆధునిక వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక విధానాలపై రైతులను ప్రోత్సహించి శాస్త్రవేత్తలు అవగాహన కల్పించాలని కంప సాగరం కె వి కె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ శ్రీనివాస్ రావు కోరారు. మండలంలోని గడ్డిపల్లి కెవికెలు సోమవారం జరిగిన శాస్త్రీయ సలహా సంఘం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతాంగం శాస్త్రవేత్తల సలహాలు పాటిస్తూ సాగు చేసే విధానాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించాలని కోరారు. రైతాంగం పంట మార్పిడి విధానాన్ని చేపట్టాలని ఆయన కోరారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నూతన సాంకేతికతను ఎప్పటికప్పుడు శాస్త్రవేత్తలు



రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలపై రైతులు దృష్టి పెట్టాలని కోరారు. శాస్త్రవేత్తలు ఆరుద్ర పంటలపై రైతులను ప్రోత్సహించి సమగ్ర వ్యవసాయ విధానాలను, ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయంపై రైతులకుశాస్త్రవేత్తలు వ్యవసాయంలో రెట్టింపు ఆదాయం వచ్చే విధంగా రైతాంగం కోసం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కె వి కే సీనియర్ సైంటిస్ట్, హెడ్ ఇంచార్జ్ డి నరేష్, శాస్త్రవేత్తలు సిహెచ్ నరేష్, ఏ కిరణ్, బి ఆదర్శ్, డాక్టర్ టి మాధురి, ఎన్ సుగంధి, యాదాద్రి భువనగిరి డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ బి అనిల్ కుమార్, నాబార్డ్ డిడిఎం ఎన్ సత్యనారాయణ, ఎస్ ఐ ఆర్ డి బోర్డు డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, హుజుర్నగర్ ఏడిఏ రవి, మండల వ్యవసాయ అధికారి ప్రీతం కుమార్, సూర్యాపేట జిల్లా ఉద్యాన అధికారి మహేష్, నాబార్డ్ డి డి ఎం వినయ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి, వివేకానంద ఎన్జీవో ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎండి గౌస్మియా తో పాటు శాస్త్రీయ సలహా సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఆన్‌లైన్ బెట్టింగ్, మత్తుల పదార్థాలకు దూరంగా ఉండాలి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 24 ప్రభాతవార్త*
విద్యార్థులు సాంకేతిక ప్రగతి వల్ల జరుగుతున్న సైబర్ నేరాలు, రహదారిపై ప్రయాణం చేస్తున్నపుడు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని హుజూర్‌నగర్ ఎస్ఐ జి.ముత్తయ ్య అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రీన్ ఉడ్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, మత్తుపదార్థాల నిర్మూ లన తదితర అంశాలపై జిల్లా ఎస్పి నర్సింహా ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ సెల్‌ఫోన్, ఇంటర్ నెట్ వినియోగం పెరిగిన తర్వాత అదే మాదిరిగా ఆన్‌లైన్ మోసాలు పెరిగాయని, బ్యాంకు ఖాతాల నుంచి నగదు కాజేసేందుకు రకరకాల మార్గాలతో వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతాల వివరాలు తెలుసుకొని ఖాతాలో నగదు తస్కరిస్తున్నారని అన్నారు. యువకులు బైక్‌లను రోడ ్లమీద విమానాల మాదిరిగా నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఎక్కువవుతున్నాయని, అతివేగం తగ్గించుకొని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. గంజాయి, మత్తుమ ందు సేవించే విధంగా యువత బానిసలుగా మారుతున్నారని వాటికి దూరంగా ఉండాలని, మత్తు మందు, గంజాయి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపాలని అన్నారు. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లువంటి వాటికి దూరంగా ఉండి చదువులపై దృష్టి పెట్టి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఏదైనా సైబర్ నేరాలకు గురైతే 1930కు కాల్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరయ్య, పోలీస్ కళాబృందం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# జాతీయ రహదారిపైప్రమాదాల ప్రదేశాలను గుర్తించిన అధికారులు



*నేరేడుచర్ల మార్చి24 ప్రభాతవార్త*
జడ్చర్లకోదాడ జాతీయ రహదారిపై నేరేడుచర్ల మండలంలో తరచూ ప్రమాదాలు జరిగే స్థలాలను సూర్యాపేట మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ సురేష్ రెడ్డి, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ జాతీయ రహదారి జే ఈ నవీన్ కుమార్ లు పరిశీలించారు. మండలంలోని చిల్లేపల్లి లో సోమవరం క్రాస్ రోడ్డు వద్ద , రామగిరి వద్దగల అవని రైస్ మిల్ , నేరేడుచర్ల శివారులోని ఎన్టీఆర్ కాలనీ వద్ద నేరేడుచర్ల పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద ప్రమాదాలు తరచూ జరుగుతున్నట్లు గుర్తించారు. ఈ ప్రదేశాలలో వాహనదారులను హెచ్చరించే విధంగా సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలని, నేరేడుచర్ల పట్టణంలో ప్రధాన రహదారి పైన చిన్నచిన్న స్పీడ్ బ్రేకర్ల రూపంలో ఏర్పాటు చేసి వాటిపైన రాత్రి సమయంలో మెరిసే విధంగా రెడ్ వైట్ రంగు వేయాలని, ప్రమాదం జరుగు స్థలమని సూచన చేసే విధంగా రహదారి పైన అక్కడక్కడ ఆరెంజ్ కలర్ లైట్లు ఏర్పాటు చేసి అవి నిత్యం వచ్చిపోయే విధంగా చూడాలని రహదారి కాంట్రాక్టర్ ఆదినారాయణ రెడ్డి ని సూచించారు

# అమరుల స్ఫూర్తితో యువత ఉద్యమించాలి



*.నేరేడుచర్ల మార్చ్ 24 ప్రభాతవార్త*
దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్ఫూర్తితో యువత ఉద్యమించాలనిసిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్ర అరుణ అన్నారు. ఆదివారం రాత్రి కామ్రేడ్ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 94 వ వర్ధంతి సందర్భంగా పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించి, ప్రధాన కూడలి లో పివైఎల్ జిల్లా నాయకులు వాసా కరుణాకర్ అధ్యక్షతన జరిగిన బహిరంగ లో ఆమె మాట్లాడుతూ 1931 మార్చి 23న ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం చట్ట విరుద్ధంగా ఈ ముగ్గురు దేశభక్తులను అర్ధ రాత్రి ఉరి తీసింది అని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ భక్తులమని చెప్పుకుంటూ దేశాన్ని హిందూ మతోన్మాద ఫాసిస్ట ప్రభుత్వంగా కేంద్రం లోని బి జె పి మార్చివేసింది అన్నారు. హిందూ బంధువులు అంటూనే 85!! హిందువులపై ధరల భారాన్ని మోపి పీడిత ప్రజలను అర్ధాకలి తో చంపుతున్న హిందూ వ్యతిరేక ప్రభుత్వం అని విమర్శించారు, దేశ సంపద మొత్తం అంబాని, ఆధాని లకు దోచి పెడుతూ, ప్రశ్నించిన గొంతులను నక్సలైట్, అర్బన్ నక్సలైట్ పేరుతొ ముద్ర వేస్తుందని అన్నారు, అమరుల త్యాగాలు వృధా కావని అన్నారుఈ సమావేశంలో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. హన్మేష్, ఆవుల అశోక్, పిఒడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, హుజూర్ నగర్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య, ఏఐపికెఎంఎస్ రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, టియుసీఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, వెర్పుల లక్ష ్మయ్య, అంబటి భిక్షం, ఎస్కే. సయ్యద్, లక్షి ్మ, పావని, రేష్మ, శ్యామల, మాలంబి, సత్తమ్మా , మరియమ్మ, విజయ్, రజాక్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం అందించాలంటూ కలెక్టర్‌కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు



రాజపేట, మార్చి 24 ప్రభాతవార్త

ఆరు సంవత్సరాలుగా పరిహారం కోసం వేచి చూస్తున్న బేగంపేట గ్రామ రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ లో సిపిఐ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు గంధ మల్ల రిజర్వాయర్ కింద బేగంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో సుమారు 80 ఎకరాల భూమిని పరిహారం ఇవ్వకుండానే రైతుల నుండి ప్రభుత్వ ఖాతాలో తీసుకున్నదన్నారు. ఆరు సంవత్సరాల నుండి 12 సార్లు రైతుబంధు డబ్బులు కూడా రైతులకు రాలేదని దీనిపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాజపేట మండల సిపిఐ కార్యదర్శి చిగుర్ల లింగం రైతులతో కలిసి కలెక్టర్ కి వినతి పత్రం అందజేస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి రాజపేట మండల కార్యదర్శి మూల పోచయ్య, రాజపేట మండలం రైతు సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు కరుణాకర్, మూల మల్లేశం, రైతులు బిచ్చాల ప్రభాకర్, నీల ఉప్పలయ్య, రాగుల బిక్షపతి, ఒరుగంటి యాదగిరి, నగరం కలమ్మ, ఒరుగంటి సత్తమ్మ, గోనె అంజమ్మ, గోనె కొమురెల్లి, ఒరుగంటి బాల నరసయ్య, ఆకుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్క్రైబ్ సాయంతో పరీక్ష రాస్తున్న అనన్య

రాజాపేట, మార్చి 24 ప్రభాతవార్త



ఎస్ఎస్సి 2024 25 వార్షిక పరీక్షలు ఈనెల 21వ, తేదీ శుక్రవారం నుండి ప్రారంభం కాగా రాజపేట మండలం పాముకుంట ఉన్నత పాఠశాలకు చెందిన గంధమల్ల అనన్య స్క్రైబ్ ద్వారా ఎస్ఎస్సి పరీక్షలకు హాజరవుతున్నారు. అదే పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థి శ్రీరామ్ గంధమల్ల అనన్య కు బదులుగా పరీక్షలు రాస్తున్నారు. చేతులు సరిగ్గా పనిచేయని కారణంగా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహ సహకారంతో స్క్రైబ్ ద్వారా పరీక్షలకు హాజరవుతోంది. ఇప్పటివరకు జరిగిన పరీక్షలన్నీ చక్కగా రాసినట్లు అనన్య తెలిపారు సోమవారం ఇంగ్లీషు పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగింది. రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్ మూడు పరీక్ష కేంద్రాలను పరిశీలించి వివరాలు తెలిపారు. రాజపేటకు చెందిన రాము అనే సి. డబ్ల్యూ. ఎస్. ఎన్. విద్యార్థి గైర్హాజరైనట్లు చెప్పారు. ఆయన వివరాలు చెబుతూ మండలంలో మూడు పరీక్ష కేంద్రాలలో రాజాపేట బాలుర పరీక్ష కేంద్రం లో 163 మంది, చీఫ్ సూపరిండెంట్ గా పారుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శశికుమార్, డిపార్ట్ మెంట్ ఆఫీసర్ గా దూదివేంకటాపురం ఎస్. విజయలక్ష్మి, రెండవ సెంటర్ రాజాపేట బాలికల ఉన్నత పాఠశాలలో 170 మంది సి.ఎస్ గా మూడవ కేంద్రం రఘునాతపురం ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రం లో 96 మంది కె. మనోజ్ కుమార్, డి. ఓ. గా చల్లూరు వున్నత పాఠశాల బి. వసంత, రఘునాథ పురం ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రం లో సి. ఎస్. గా కుర్రారం హై స్కూల్ హెచ్. ఎం. జి. కోటి రెడ్డి, డి. ఓ. గా బొందుగుల జి. హెచ్. ఎం. జె. ప్రభాకర్ లు వ్యవహరిస్తుండగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు చందా రమేష్ చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. రాజపేట ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## మండలానికి నీటిని అందించటంపై అసెంబ్లీలో విప్ బీర్ల ఐలయ్య ప్రస్తావన

రాజపేట, మార్చి 24 ప్రభాతవార్త

రాజపేట మండలం లోని గ్రామాలకు సాగు నీటినందించేందుకు అసెంబ్లీలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రస్తావించారని కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్ తెలిపారు. మల్లన్నసాగర్ నుండి రాజపేట మండలంలోని 20 గ్రామాలకు సుమారు 8 కిలోమీటర్ దూరం కాల్వను పూర్తి చేసి సాగునీరు, తాగునీరు అందించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి కాల్వలు పూర్తిచేయాలని అసెంబ్లీ లో ప్రస్తావించినట్లు అందుకు ప్రభుత్వ విప్ ఆలేరు యం.యల్.ఏ. బీర్ల ఐలయ్య కి రాజపేట మండలం తరుపున ధన్యవాదాలు చెప్పారు.

## సేవా రత్న అవార్డు అందజేత.



ఆలేరు మార్చి 24 ప్రభాతవార్త

ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు పసుపునూరి వీరేశం కు ఇటీవల సుందరయ్య కళాభవన్ వద్ద జరిగిన అవార్డ్స్ ప్రధానోత్సవం లో సర్వేజన సుఖినోభవంతు జాతీయ సంస్థ హైదరాబాద్ వారి నిర్వహించిన అవార్డ్స్ ప్రధానోత్సవం లో సమాజసేవలను గుర్తించే సేవ రత్న అవార్డు, ఉగాది పురస్కార్ అవార్డు రాష్ట్ర మానవ హక్కుల సంఘం చైర్మన్, దైవజ్ఞ శర్మ, చేతుల మీదుగా అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా గతంలో నేను అన్నదానాలు, వస్త్రధానాలు, రక్తదాన శిబిరాలు, చలివేంద్రాలు నిర్వహించామని, కరోనా సమయంలో కూడా సేవలు అందించడం జరిగిందని, ఆలేరులో ఉండే ప్రధాన సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తున్న సందర్భంగా సర్వేజనా సుఖినోభవంతు వారు అవార్డ్స్ అందజేశారని తెలిపారు. సేవ రంగంలో ఇలాంటి సంస్థలు ప్రోత్సహించడం చాలా సంతోషకరమైన విషయం ఇలాంటి ప్రోత్సాహం వల్ల వేరే వారు కూడా స్ఫూర్తి పొందే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ కూడా సమాజ సేవకు ముందుకు రావాలని, సర్వేజనా సుఖినోభవంతు సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు

## బేగంపేట నర్సరీని పరిశీలించిన కార్యదర్శి

రాజపేట, మార్చి 24 ప్రభాతవార్త

రాజపేట మండలం బేగంపేట గ్రామ పరిధిలోని నర్సరీని సోమవారం పంచాయతీ కార్యదర్శి దేవమని పరిశీలించారు. నర్సరీలోని మొక్కల వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో సుమారు 10,000 మొక్కలు 15 రకాలవి ఉన్నట్లు చెప్పారు. వర్షాకాలం సమయానికి ముందు అవసరమైన వారికి మొక్కల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు

## రాజపేటలో హరే రామ నామ జప యజ్ఞం



రాజాపేట, మార్చి 24 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో హరే రామ నామ జప యజ్ఞం నిర్వహించారు. అదరాసుపల్లి శ్రీధర శర్మ ఆధ్వర్యంలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు పర్యవేక్షణలో జరిగింది. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం వంశపారంపర్య అర్చక స్వాములు రామేశ్వర్ దాస్ మహంత్, నంగునూరు రాజు , సోమసాని చంద్రం, ఆడెపు శేఖర్, చామకూర భద్రయ్య, సంధిల భాస్కర్ గౌడ్, నాళ్ల శేఖర్, బిర్రు శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, కోనూరు బిక్షపతి, తదితరులు న్నారు. ఆలయ అర్చక స్వాములు చెలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు.

## రేణికుంటలో చలివేంద్రం ప్రారంభం

రాజపేట, మార్చి 24 ప్రభాతవార్త

రేణికుంట గ్రామపంచాయతీ పరిధిలో కార్యదర్శి వెంకటేష్ సోమవారం చలివేంద్రం ప్రారంభించారు. వేసవికాలం తీవ్రతరం అవుతున్న దృష్ట్యా ప్రజల కోసం బాటసారుల కోసం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో రేణిగుంట గ్రామ ప్రజాప్రతినిధులు ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ రిపోర్టర్ ను పరామర్శ.

..ఆలేరు మార్చి 24 ప్రభాతవా ర్త

ఆలేరు నగర పురపాలక సంఘం 6 వ వార్డు బహదూర్ పేట కు చెందిన బి ఆర్ ఎస్ నాయకులు, సినియర్ పాత్రికేయులు జంపాల దశరథ ఆరోగ్యం క్షీ ణించడంతో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స సందర్భంగా మాజి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా దశరథ ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని డాక్టర్లతో మాట్లాడి మంచి వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని తెలిపారు




## చలో హైదరాబాద్ ధర్నా జయప్రదం చేయాలి



తుర్కపల్లి, మార్చ్ 24 ప్రభాతవార్త

మార్చి 25న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీ మ్మబాయి, ఎంపీఓ వెంకటేశ్వర్లకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12,769 మంది గ్రామపంచాయతీలో పని చేస్తున్నారని, పంచాయతీ కార్మికులు గత ఐదు, ఆరు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీ మ్మనరసింహ, సిఐటియు మండల కన్వీనర్ వెంకటేశం, ఉపాధ్యక్షుడు ఎరుకల స్వామి, కార్యదర్శి కసర బోయిన శ్రీశైలం, కోశాధికారి తుటి కృష్ణ, ప్రచార కార్యదర్శి భూషి శేఖర్, కార్యవర్గ సభ్యులు దిరావత్ మల్లేష్, కరుణాకర్, బాల నరసయ్య, మాలోతు బాత్యానాయక్, తూటి గణేష్, కోట లావణ్య, గడ్డమీది లక్ష్మి మ్మ ,సుగుణమ్మ, మల్లయ్య నరసయ్య

## మధ్యాహ్న భోజన వంట సామాగ్రి అందజేత



తుర్కపల్లి, మార్చ్ 24 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలోని ఎం పి యు పి ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే నూతన వంట సామాగ్రిని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో అందజేశారు .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు ప్రవీణ్, తిరుపతిరెడ్డి, శ్రీవిద్య, గోపి, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ నాగాయపల్లి మంగ, వంటశాల నిర్వాహకులు రుద్ర లక్ష్మి మ్మ కిష్టయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగాయపల్లి శివరాములు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

తుర్కపల్లి, మార్చ్ 24 ప్రభాతవార్త



తుర్కపల్లి కేంద్రంలోనీ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ ఆకస్మికంగా సందర్శించారు . తరగతి గదిలో నల్లబోర్డుపై రాసి ఉన్న పదాలను విద్యార్థులచే చదివించారు. మధ్యాహ్న భోజన వంటగదిని పరిశీలించారు. విద్యార్దులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్లో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాలతీ, ప్రాధానోపాధ్యాయురాలు జే. అరుణ ,ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

# మార్కెట్ చైర్మన్ కు బీసీ ఫెడరేషన్ కులాల సమితి తరపున సన్మానం

*తిరుమలగిరి మార్చి 24 ప్రభాతవార్త*

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమితులైన తరువాత సోమవారం నాడు బిసి ఫెడరేషన్ కులాల పంపి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ ఫెడరేషన్ కులాల సమి తి రాష్ట్ర కోశాధికారి పసుపులేటి కరుణాకర్, బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి ఎల్సోజు నవీన్ కుమార్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ కులాలలో అత్యంత వెనుకబడిన కులాలను ప్రత్యేకంగా గుర్తించి పదవులను ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని వారు అన్నారు. కష్టపడి పని చేసే వారికి పదవులు వస్తాయాయి అనడానికి నిదర్శనం ఈఎన్నికని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా బీసీలను గుర్తించి 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ప్రభుత్వం వెంటనే బీసీలకు రాజకీయలలో కూడా ఏబిసిడి వర్గీకరణను వర్తింపజేయాలని వారు



కోరారు. ఈ సందర్భంగా నూతనగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్, డైరెక్టర్లు రాపాక సోమేష్ ఖాదరబోయిన ఉప్పలయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, బీసీ సంఘం నాయకులు ఎల్సోజు ఉప్పలయ్య,ఆనంతుల శ్రీనివాసు, దొంతరబోయిన యాదగిరి,కటకం ఉపేందర్, కంబాల రాములు, కొత్తగట్టు యాకయ్య,కాలిరామ్,పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తుల నుండి దేశాన్ని కాపాడాలి



## ఏప్రిల్ 2 నుండి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

దేశ స్వతంత్ర పోరాటం నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం , మతోన్మాద శక్తుల నుండి భారత దేశాన్ని కాపాడుకోవడానికి, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంకితం కావాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి హ్యాండిక్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కోపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ..ముత్తినేని వీరయ్య వ్యవసాయ రైతు సంక్షేమ కమీషన్ సభ్యులు, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు సోమవారం నాడు ..జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ జిల్లా సన్నహాక సమావేశంలో వారు ముఖ్య అతిధిగా పాల్గొని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి , ఆర్ ఎస్ ఎస్ లు తమ మతోన్మాద ఎజెండాను అమలు చేయడానికి హిందుత్వ భావజాలం, మనువాద సిద్ధాంతాన్ని ప్రజలపై రుద్దడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. బిజెపి , ఆర్ ఎస్ ఎస్ లు మైనారిటీ లు, దళితులు, ఆదివాసిలపై దాడులకు పాల్పడుతూ దేశంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నాయని అన్నారు. భారతదేశంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యంగ పరిరక్షణ కోసం, శాంతి, అహింసా సిద్ధాంతం వ్యాప్తి చేస్తూ ఎఐసిసి నాయకులు, భావి భారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 4000 కిలోమీటర్ల భారత జోడో పాదయాత్ర నిర్వహించారని వారు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మైనారిటీ ల దుకాణాలను బుల్ డోజర్లతో కూల్చి వేస్తున్నారని వారు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర లు చేసి మహాత్మా గాంధీ,అంబేద్కర్ ల ఆలోచనా విధానం, సెక్యులరిజం, భావజాలాన్ని ప్రజలకు వివరించాలని, మనువాద సిద్ధాంతం పై పోరాటం చేయాలని అన్నారు.

## చక్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి దంపతులు

*.నూతనకల్.. మార్చి 24 ప్రభాత వార్త*

..ఇటీవల హత్యకు గురైన మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెంచు చక్రయ్య గౌడ్ కుటుంబాన్ని పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి దంపతులు సోమవారం పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడు చక్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చక్రయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చక్రయ్య చేసిన కృషి వెలకట్టలేనిదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి బంటు



బద్రి,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఉప్పుల పాపయ్య,డిసిసి కార్యదర్శులు కళ్లెం కృష్ణారెడ్డి,గుగులోత్ కృష్ణా నాయక్, జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న, సేవాదళ్ మండల అధ్యక్షులు నెల్లుట్ల మహేష్, మండల నాయకులు జటంగి గణేష్ యాదవ్,గుణగంటి వెంకన్న,అనంతుల శ్రీను, మేడిపల్లి అశోక్,బద్దం ప్రశాంత్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి,మైనార్టీ నాయకులు షేక్ జహంగీర్,ఫజ్జుల్లా,పాల్వాయి పరశురాములు,మట్టపల్లి లింగేష్, పాల్వాయి కార్తిక్,బత్తిని మురళి, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ప్రతి మండలంలో ఒక మోడల్ అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నందు మహిళ, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలంలో ఒక మోడల్ అంగన్వాడి కేంద్రం ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ప్రత్యేక నూతన ప్రీ స్కూల్ సిలబస్ ప్రకారం చెబుతున్నారా లేదా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సిడిపిఓలు చేయవలసిన సంక్షేమ, విమెన్ వెల్ఫేర్ పై పలు సూచనలు చేశారు. అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, రిపేర్లు తొందరగా పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ కొరకు ప్రతిపాదనలు రెడీ చేయాలని తెలిపారు. ట్రాన్స్జెండర్స్ కి వారి యొక్క జీవన విధానం మెరుగుపరచడానికి వారితో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.శ్యామ్, మేమ్ పిల్లలను సూపర్వైజర్స్ తప్పక పరిశీలించాలని తెలిపారు. వరకట్నం వేధింపులు, కిడ్నాప్లు మహిళలకు సంబంధించిన ఎలాంటి సంఘటనలు జరిగిన అక్కడకు మహిళ సాధికారిక అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే నరసింహారావు సిడిపిఓలు, ఎసిడి పిఓ, డిసిపిఓ, సఖి సిఏ, ఎఫ్ఆర్ఓ ,సంకల్ప కోఆర్డినేటర్లు, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.






## పోస్టర్లు ఆవిష్కరణ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రీజినల్ మేనేజర్ నల్గొండ వారిచే సూర్యాపేట డిపో లో భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ తలంబ్రాలు పోస్టర్ ఆవిష్కరణ. లాజిస్టిక్స్ విభాగం వారి కార్గో ద్వారా కేవలం 151 రూపాయలు చెల్లించి మీ ఇంటి వద్దకే భద్రాద్రి రాముల వారి కళ్యాణ ముత్యాల తలంబ్రాలు పొందవచ్చు అన్నారు.. ఈ కార్యక్రమాన్ని రీజినల్ మేనేజర్ కే జాన్ రెడ్డి పోస్టర్ సూర్యాపేటలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ రీజినల్ మేనేజర్ వి. సుచరిత , సూర్యాపేట డిపో మేనేజర్ జి లక్షీ ్మనారాయణ అసిస్టెంట్ మేనేజర్ సైదులు డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మొహమ్మద్ జానీ పాషా పాల్గొన్నారు. సూర్యాపేట పరిసర ప్రాంత ప్రజలు ఈ యొక్క గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రీజినల్ మేనేజర్ కే జాన్ రెడ్డి తెలిపారు. ఇట్టి బుకింగ్ కొరకు అన్ని డిపోలలోని కార్గో ఆఫీస్ లలో బుక్ చేసుకోవచ్చు అని అన్నారు. ఫోన్ నెంబర్ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ 9154298695 ఫోన్ ద్వారా కూడా బుక్ చేసుకోవచ్చు అన్నారు.

## అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు రూ.50 వేలు చేయూత

*నూతనకల్.. మార్చి 24 ప్రభాతవార్త.*



.మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ 50వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి విగ్రహ ఆవిష్కరణకు చేయూ తనిచ్చారు.సోమవారం గ్రామానికి చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే సామేలును హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవగా వారు గ్రామస్తులకు 50వేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పాండవుల లింగయ్య,సీనియర్ నాయకులు రాచకొండ అయోధ్య,నాయకులు గంట మల్సూర్,యూత్ అధ్యక్షుడు గంట నరేష్,మేడి హరికృష్ణ, మేడి నరేష్,గంట లింగరాజు,మేడి నాగరాజు,గంట గోపయ్య,వీరేష్,జలంధర్,విజయ్ తదితరులు ఉన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

*మద్దిరాల మార్చి 24:ప్రభాతవార్త :*

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ వీరన్న తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ముకుందపురం గ్రామానికి చెందిన కోరిపెల్లి సందీప్ రెడ్డి తండ్రి అశోక్, రేసు జగదీష్ తండ్రి సోమయ్య అనే ఇద్దరు వ్యక్తులు సొంత ట్రాక్టర్లతో జి కొత్తపల్లి గ్రామశివరలోని పాలేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా సోమవారం ఉదయంపూట ట్రాక్టర్లను పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు. మండలంలో ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని అన్నారు

# సంస్థాన్‌నారాయణపురంను కరువు మండలంగా ప్రకటించాలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 24 ప్రభాతవార్త

ఎలాంటి సాగునీటి వనరులు లేని సంస్థాన్‌నారాయణపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ఈ ప్రాంత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి డిమాండ్ చేశారు. తీవ్ర కరువు నెలకొన్న దృష్ట్యా రైతుల బోరు బావుల కింద సాగు చేసి నీరులేక ఎండిపోయిన పంట పొలాలను ఆయన సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపురం మండలంలో సాగునీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఆనాదిగా భూగర్భ జలాలపైనే ఆదారపడి పంటలను సాగు చేస్తున్నారని, ఎండిపోవడంతో నష్టపోతున్నారన్నారు. తక్షణమే కరువు మండలంగా ప్రకటించి ప్రభుత్వం ఎకరాకు రూ.30వేల పరిహారం ప్రకటించి రైతులను ఆదుకోవాలన్నారు. ఎలాంటి సాగునీటి వనరులు లేని నారాయణపురంకు సాగునీటి సదుపాయం కల్పించాల్సిన బాధ్యత జిల్లా మంత్రులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు



సుర్వి రాజుగౌడ్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నర్సింహా, జిల్లా నాయకులు వంగరి రఘు, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు సుర్వి వెంకటేశం, రైతులు గవ్వల ఆంజనేయులు, బద్దం బాలరాజు, కొమిశెట్టి నవీన్ తదితరులున్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజారోహణం

చౌటుప్పల్, మార్చి 24 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలో వలిగొండ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో సుప్రభాతం, గణపతిపూజ, శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పంచామృత అభిషేక, సహస్రనామ పుష్పార్చన, ధ్వజారోహణం, హోమం తదితర ధార్మిక కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కాగా ఈ నెల 25 స్వామి వారి



కల్యాణోత్సవాలను నిర్వహించేంతుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయ కమిటీ అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, సభ్యులు ఎలకరాజు నాగరాజు, చింతల ప్రభాకర్‌రెడ్డి, కానుగు శేఖర్ ముదిరాజ్, బత్తుల శ్రీశైలంగౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, చిక్కా నర్సింహా, నాంపల్లి శ్రీనివాస్‌గుప్తా, ఉప్మాగుల శ్రీనివాస్, ఆరుట్ల లింగస్వామి, నకరికంటి శ్రీశైలం, ఊదరి యాదయ్య, నల్ల గణేష్, బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి, ఊదరి మారయ్య, గట్టు పవన్, బాల్యం వెంకటాచలపతి, కాసుల వెంకటేశం, చెవ్వగోని మహేష్‌గౌడ్, గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ అర్చకులు సంతోష్ శర్మ తదితరులున్నారు.

## క్షయరహిత రాష్ట్రం దిశగా కార్యక్రమాలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 24



24 మార్చ్ 2025 ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నార్కెట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి చికిత్స కేంద్రం, శ్రీ బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ సౌజన్యంతో క్షయ వ్యాధి నివారణ కొరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిబ్బందిచే క్షయ వ్యాధిని నివారిద్దాం నిర్మూలిద్దాం అనే నినాదంతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. సిబ్బందికి క్షయ వ్యాధి పై అవగాహన కల్పించడం కొరకు జనరల్ నాలెడ్జ్ టెస్ట్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఐ. విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించినుంలో ఆయన విజుతలకు బహుమతులు అందజేశారు. 2024 సంవత్సరానికి గాను క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తింపు మరియు చికిత్సలు అందించడంలో ప్రతిభను ప్రదర్శించిన ఆశా కార్యకర్తలు బుర్రి ధనమ్మ, బండారు సంధ్య, బొల్లెద్దు శ్యామలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేయడం జరిగినది. ఆరోగ్య కార్యకర్తల విభాగంలో ప్రథమ బహుమతి బి. నాగమణి, ద్వితీయ బహుమతి కే. గీత, కే. శేఖర్‌లకు అందజేయడం జరిగింది. జనరల్ నాలెడ్జ్ పరీక్షలో మొదటి బహుమతి బి. నాగమ్మ, ఆశాల విభాగంలో మొదటి బహుమతి జే. స్వప్న, ద్వితీయ బహుమతి గుత్త సరిత, తృతీయ బహుమతి ధనమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మరియు శ్రీ బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బడుగు శ్రీరాములు, క్షయ వ్యాధి చికిత్స కేంద్ర పర్యవేక్షకులు వై. అజయ్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు టి. మధుసూదన్, ఎం. చంద్రకళ మరియు వెంకటమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సల్మా సుల్తాన, క్షయ వ్యాధి చికిత్స కేంద్ర ల్యాబ్ టెక్నీషియన్ సైదులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 24



మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో చెరువుగట్టుకి చెందిన గడుసు శోభశ్రీనివాస్ రెడ్డి, వంపు రమణశివకి వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు అయిన చెక్కులను సోమవారం గ్రామంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్‌లు రేగట్టే రాజశేఖర్ రెడ్డి, పున్నపురాజు యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు వారాల రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, మాజీ ధర్మకర్త రేగట్టే నర్సింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగట్టే నవీన్ రెడ్డి, మల్గ శంకర్, పుట్ట రాకేష్, చాపల భూపాల్ రెడ్డి, ఉమల్ రెడ్డి యాదగిరి రెడ్డి, మిట్ట వెంకట్ రెడ్డి, కూకుట్ల శ్రీకాంత్, కట్ట సాయి తదితరులు పాల్గొన్నారు.

## పలువురు నాయకుల నివాళులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 24



పట్టణానికి చెందిన బొడ్డు వెంకటేశం తల్లి అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం పలువురు నాయకులు ఆమెవ్ర మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో వడ్డేగోని నరసింహ గౌడ్ ,పుల్లెంల ముత్తయ్య, బాణాల భాస్కర్ రెడ్డి, వేముల నరసింహ గౌడ్, వడ్డేగోని రామలింగం గౌడ్, పుల్లెంల కృష్ణయ్య తదితరులు ఉన్నారు.




## ట్రిపుల్ ఆర్‌లో ఉత్తరం, దక్షణ భాగాల్లో సమానంగా భూ సేకరణ చేపట్టాలి

చౌటుప్పల్, మార్చి 24 ప్రభాతవార్త



ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో దక్షిణ భాగంలో మాదిరిగా 43 కిలో మీటర్ల పరిధి మాదిరిగానే ఉత్తర భాగంలో సైతం ఓఆర్‌ఆర్‌కు 43 కిలో మీటర్ల పరిధి విధించి భూ సేకరణ చేపపట్టేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును హైద్రాబాద్‌లో ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ప్రతినిధులు సోమవారం విన్నవించారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసిత రైతుల కన్వీనర్ చింతల దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల ముందు భువనగిరిలో కాంగ్రెస్ నేత ప్రీయాంకాగాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి ట్రిపుల్ ఆర్ భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ట్రిపుల్ ఆర్ విషయంపై అసెంబ్లీలో ప్రస్తావించి తమ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హరీష్‌రావు తమకు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దబ్బుటి రాములు, మారుపాక రామలింగం గౌడ్, జాల వెంకటేశం యాదవ్, సందగల్ల మల్లేశంగౌడ్, బొమ్మిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, నాగెల్లి దశరథ, ఏసిరెడ్డి దామోదర్‌రెడ్డి, చింతల సంజీవరెడ్డి తదితరులున్నారు.

## బత్తుల విప్లవ్‌కుమార్ సహకారంతో నూతన బోరుబావి ఏర్పాటు

చౌటుప్పల్, మార్చి 24 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ నేత బత్తుల విప్లవ్‌కుమార్ తన సొంత నిధులతో బోరుబావిని ఏర్పాటు చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. నూతన బోరు మోటార్‌ను సోమవారం ప్రారంభించారు. విప్లవ్‌కుమార్ అందించిన తోడ్పాటును పట్టణ వాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, డీఈఈ రాములు, మాజీ ఉప సర్పంచు అన్నమోని గోవిందరాజు, సంతోష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలోని పలు సమస్యలను పరిష్కరించాలి

*భువనగిరి రూరల్ మార్చి 24 ప్రభాతవార్త :*



భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ డి ఈ వై కొండలరావుకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ పట్టణంలో హుస్నేనాబాద్ ఇందిరమ్మ కాలనీలో నీటి ఎద్దడి, రోడ్లు, డ్రైనేజీ సమస్య తోపాటు కాలనీలో నిర్మించిన వాటర్ ట్యాంకు ద్వారా కృష్ణ నీరు కాలనీ ప్రజలకు సరఫరా చేయాలని, అర్బన్ కాలనీ ఒకటో వార్డు పాతవివేరా వెనుక భాగంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పూర్తి చేసి, స్మశాన వాటికకు వెళ్లే దారిలో రోడ్డును నిర్మించాలని, వివిధ వార్డులలో డ్రైనేజీ , వీధిలైట్లు, కోతుల , కుక్కల బెడద తీవ్రంగా ఉన్నందువలన ఈ సమస్యల పైన కమిషనర్ స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కమిటీ సభ్యులు దండుగిరి, కొలుపులకి కృష్ణ, ఎనబోయిన లింగమూర్తి పాల్గొన్నారు.

## ఈనెల 30 నుండి రేషన్ షాప్ ల ద్వారా ప్రజలకు సన్న బియ్యం

*ఆత్మకూరు(ఎం) మార్చి 24 ప్రభాతవార్త:*



ఉగాది పండగ రోజున రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నదని తాసిల్దార్ వి. లావణ్య తెలిపారు. సోమవారం వివిధ గ్రామాలలో రేషన్ దుకాణాలలో రిజిస్టర్లను పరిశీలి ంచారు. ఈ నెల 30వ తేదీ నుండి తెల్లరేషన్ కార్డులందరికీ నాణ్యమైన సన్నబియ్యం ఇచ్చేందుకు ప్రభుత్వం సంకల్పించిందని, ఆ దశగా రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డిబియ్యం పంపిణీ చేయవద్దని స్పష్టం చేశారు. రేషన్ షాప్ లో లబ్ధిదారులకు పంచగా మిగిలిన దొడ్డు బియ్యం ను లబ్ధిదారుల కార్డులకు ఇవ్వకుండా భద్రపరచాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవకతవకలకు తావు లేకుండా ప్రభుత్వం పంపిస్తున్న ఈ సన్న బియ్యంను లబ్ధికార్డుదారులకు అందేలా చూడాలన్నారు. సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సపియోద్దిన్, ఆర్ఐ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు ఇంటర్వ్యులపై సబ్సిడీ రుణాలు

*ఆత్మకూరు(ఎం) మార్చి 24 ప్రభాతవార్త*



దివ్యాంగులకు ప్రభుత్వం 100!! సబ్సిడీ ద్వారా అందివనున్న రుణాల కోసం సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థుల నుంచి ఇంటర్వ్యూలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాముల నాయక్, సిడిపిఓ జ్యోష్న మాట్లాడుతూ అన్ని గ్రామాల నుంచి 53 మంది దివ్యాంగులు సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకోగా సోమవారం నిర్వహించిన ఇంటర్వ్యూ లలో 43 మంది పాల్గొన్నారు. ఇందులో నుంచి ముగ్గురు అభ్యర్థులను ఎంపిక చేసి సంబంధిత అధికారులకు జాబితాను పంపనున్నట్లు తెలిపారు ఎంపికైన అభ్యర్థులలో విడతల వారీగా ఒక్కో అభ్యర్థికి రూ.50,000 రూపాయల చొప్పున 100!! సబ్సిడీ ద్వారా అందనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ లోకేశ్వర్ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్లు జ్యోతి అభివి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో స్వపారిపాలన దినోత్సవం

*ఆత్మకూరు(ఎం) మార్చి 24 ప్రభాతవార్త:*



మండలంలోని పల్లెర్ల గ్రామంలో అంగన్వాడి 3వ కేంద్రంలో సోమవారం ఘనంగా స్వపారిపాలన దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ ఉపాధ్యాయ పాత్రలు పోషించి, ఒక్క రోజు ఉపాధ్యాయుల వేషధారణ లో పలువురిని అల్లరింప చేశారు. చిన్నారులు ఈ వేడుకలలో పాల్గొన్ని ప్రతిభ కనబరిచిన పిల్లలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మేడి.మాధవి, అంగన్వాడి హెల్పర్ ఎల్లమ్మ, చిన్నారుల తల్లితండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలి

*అడ్డగూడూరు, మార్చి 24ప్రభాతవార్త:*

వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 50!! రాయితీ పై అందిస్తున్న వ్యవసాయ పరికరాలకు భూమి పట్టా గల మహిళ రైతులు దరఖాస్తు చేసుకోవాలని సోమవారం ఏవో పాండురంగ చారి పత్రికా ప్రకటన పేర్కొన్నారు. రోటవేటర్స్ 2, హ్యాండ్ స్ప్రేయర్స్ 5, పవర్ స్ప్రేయర్స్ 4, కల్టివేటర్స్, ఎంబి ప్లవ్, డిస్ హారో 3, బండ్ ఫార్మర్ 1 పరికరాలు అందించనున్నట్లు తెలిపారు. అర్హులైన మహిళలు పట్టాదారు పాసుపుస్తకం, 3పాస్ ఫోటోలతో, అప్లికేషన్ ఫారం నింపి ఈనెల 27 వరకు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు సమర్పరిచాలని తెలిపారు.

## డీసీపీని కలిసిన లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు సమస్యలు పరిష్కరించాలని వినతి

*భువనగిరి రూరల్ మార్చి 24 ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అక్షాన్ యాదవ్ ని సోమవారం కలిసి సన్మానించిన లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాలు, కల్తీ ని నివారించాలని, జిల్లాలోని మోడల్ స్కూల్ వద్ద సాయంత్రం వేళలో పెట్రోలింగ్ నిర్వహించాలని, పోలీస్ స్టేషన్లో సత్వారా న్యాయం జరిగే విధంగా చూడాలని తెలపడంతో ఆయన స్పందిస్తూ తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను చట్టబద్ధంగా పరిష్కరిస్తామని అన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ నాయక్, సముదార్ నాయక్,శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన వాహనాలకు ఆరు నెలల గడువు

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

వివిధ నేరాల్లో, వాహనాల తనిఖీల్లో పోలీసుల స్వాధీనంచేసుకున్న ద్విచక్ర వాహనాలను సంబంధిత యాజమానులు, కారులను త్వరితగతిన సరైన పత్రాలు చూపి తీసుకెళ్లాలని జిల్లా ఎస్పీ కె నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ నేరాలు వాహనాలు తనిఖీల్లో పోలీసులు స్వాధీనం చేసుకోబడి పోలీసుల ఆధీనంలో జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్ మోటార్ వాహనాల విభాగంలో ఉన్న 120 ద్విచక్ర వాహనాలు పోలీస్ సరైన పత్రాలు చూపి యాజమానులు విడిపించుకోవాలని ఎస్పి సూచించారు. ఆరునెలల గడువులోగా జిల్లా పోలీస్ మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం నందు సరైన పత్రాలు సమర్పించి విడిపించుకోవాలి. లేకపోతే కాలం చెల్లిన వాహనాలను పాతసామానుకు, సామర్థం ఉన్న వాటిని వేలం కు పంపడం జరుగుతుంది అన్నారు. వీటి వివరాలను జిల్లా పోలీస్ ఫేస్బుక్, ఎక్స్ నందు పొందుపరుస్తాము అన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

*నూతనకల్... మార్చి 24 ప్రభాత వార్త.*



..మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, పి ఎస్ సి చైర్మన్ నాగం జయసుధ లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం సహోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి మాట్లాడారు. హిందూ ముస్లింల మతసామరస్యతకు ప్రతీకగా ఇఫ్తార్ విందులు దోహదపడతాయని అన్నారు. రంజాన్ మాసం ముస్లిం సహోదరులకు ఎంతో పవిత్రమైన మాసమని, ఈ మాసంలో ఎంతో నిష్టతో దీక్షలు చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సహోదరులు ఎస్. కె జహంగీర్, మహమ్మద్ షకీల్, జాకీర్, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

*.భువనగిరి, మార్చి 24ప్రభాతవార్త :*



భువనగిరి మండలంలోని నమత్ పెల్లి గ్రామంలో భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్ ఏ ఎస్ఐ విధులు నిర్వహిస్తున్నబత్తిని రాములు గౌడ్ తల్లి బత్తిని రాజమ్మ ఇటీవలనే మరణించగా, సోమవారం గ్రామంలో దశదినకర్మ నిర్వహించగా, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు హాజరై, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ మహిళా పోలీస్ స్టేషన్ సిఐ అర్జునయ్య, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, మాజీ ఎంపీపీ అతికేం లక్ష్మీ నారాయణ గౌడ్, యాదగిరిగుట్ట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోల వెంకటేష్ గౌడ్, కుటుంబ సభ్యులు బత్తిని మల్లేశం, బత్తిని బాల నరసింహ, బత్తిని శ్రీనివాస్, బత్తిని శేఖర్, బత్తిని శ్రీధర్, బత్తిని వెంకటేష్, గ్రామస్తులు కొండాపురం ఉపేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## మర్డర్ కేసులో నిందితుడికి శిక్ష, జరిమానా

*భువనగిరి రూరల్ మార్చి 24 ప్రభాతవార్త*

భువనగిరి మండలం తుక్కాపురం గ్రామానికి చెందిన గుంటి బస్వయ్యను హత్య చేసిన సంఘటనలో రాసాల రాజమల్లుకు 10 సంవత్సరాల జైలు శిక్షతోపాటు 20 వేలు జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వెల్లడించారు. అల్లుడు గంగన మోని శ్రీను ఫిర్యాదు మేరకు సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిందితుడిని అరెస్టు చేసి మర్డర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం రిమాండ్ కు తరలించారు.

రాయితీపై వ్యవసాయ యాంత్రీకరణ ఉపకరణాలు: ఆత్మకూరు(ఎం) మార్చి 24 ప్రభాతవార్త: వ్యవసాయ యాంత్రీకరణ ఉపకరణాలను అందించేందుకు 50 శాతం రాయితీని ప్రభుత్వం ప్రకటించిందని ఏవో పూజిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరం 2024 25 మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ ఉపమిషన్ పథకం ద్వారా 50!! శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లను, మండల పరిధిలో 15 యూనిట్ల రాయితీపై అందించినట్లు తెలిపారు. రోటో వీటర్లు 02, బ్యాటరీ స్ప్రేయర్స్ 05, పవర్ స్ప్రేయర్స్ 05, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ 01,కల్టివేటర్స్, ఎంబి ప్లవ్, డెస్క్ హారో 02, పవర్ టిల్లర్ 01 పరికరాలను అందించనున్నట్లు తెలిపారు. అర్హులైన మహిళలు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, పాస్ ఫోటో సైజ్ ఫోటోలు, ట్రాక్టర్ ఆర్ సి తో పాటు వ్యవసాయ యాంత్రీకరణ దరఖాస్తు ఫారం నింపి ఈనెల 25వ తేదీ వరకు పట్టణ కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# అంగరంగ వైభవంగా రథోత్సవం

<u>మేళ్లచెరువు మార్చి 24 ప్రభాతవార్త</u>

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం 27వ వార్షిక కళ్యాణ బ్రహో మ్రత్సవముల కార్యక్రమాల్లో భాగంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమనా న్నరాయణ రామానుజ చిన జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ అహోబిళ రామానుజ జీయర్‌స్వామి సారధ్యంలో రథోత్సవము, మహాపూర్ణా హుతి, చక్రస్నానం, శ్రీపుష్పయాగము, ద్వాదశ ఆరాధన, ద్వాదశ అవరణము, తీర్ధగోష్టి, రుతి ్వక్ సన్మానము, శ్రీవిష్ణ సహస్రనామ పారాయణములు, సహస్రనామ







అర్చనలు, అభిషేకములు, మంగళహారతులు, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు, వేద ప ండితుల మంత్రోచ్చరణలతో, మేళతాళములు, మంగళ వాయిద్యాలతో, గోవిందనామ స్మరణతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో రామానుజ దా సులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి,మునగాల రామమోహన్‌రావు అరుణ,జూపల్లి వినోద్‌రావు భార్గవి,రంజిత్‌రావు రాజిత,రాముురావు మేఘన,శ్యాముురా వు ఐశ్వర్య,ఎరబెల్లి మురళీధరరావు పటేల్,కాచవరపు బాబూరావు నిర్మల,భారత మాజీ ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కెవి.చౌదరి దంపతులు,సిఐ రజితారెడ్డి,ఎస్‌ఐ పరవే ుష్,చంద్రశేఖర్‌పాండే,నందనమూడి శ్రీనివాసరావు అనురాధ,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవా చార్యులు,బట్టర్ శేషు,ముడుంబై వెంకట కృష్ణమాచార్యులు,ర ంగనాధాచ ార్యులు ,నర్సి ంహరంగాచార్యులు, మధుసూదనాచార్యులు,కల్వకుంట్ల వరప్ర సాదాచార్యులు,పరిశ్రమ అన్ని విభాగాల అధికాలు, శ్రీశ్రీశ్రీ చినజీయర్‌స్వామి వారి శిష్య బృందం, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

## -ప్రజావాణిలో అరు దరఖాస్తులు

<u>మిర్యాలగూడ, మార్చి 24 ప్రభాతవార్త</u>



ప్రతి ఒక్కరూ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని సబ్‌కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎం.శ్రీనివాస్‌శర్మ అన్నారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ప్రజావాణిలో అయాశాఖలకు సంబంధించిన 6 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. అనంతరం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అయాశాఖలకు పంపించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు, డిఎల్పిఒ రాఘరావు, మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ, మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ అధికారి అర్.మమత, హార్టికల్చర్‌అధికారి నసీమమోహరిన్, వివిధశాఖల అధికారులు వెంకటేశ్వర్‌రావు, ఎంబిబేగ్, పాపారావు, ఎండి అహ్మదుల్లా, మోతీలాల్,మానస తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నాము

<u>నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 24</u>

మండలంలోని అన్ని పరీక్షా కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని అన్నారు నార్కట్‌పల్లి మండల తహశిల్దార్ వెంకటేశ్వర్లు.సోమవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బ్రాహ్మణ వెల్లంల పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్ పల్లి ,ఎస్ పి ఆర్ పాఠశాల సైదా నాయక్ ఎంఈఓ చిట్యాల ఫ్లయింగ్ స్కార్డ్ గా తనిఖీ చేశారు.పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.అంతా ప్రశాంతంగా పరీక్ష నిర్వహించడం జరిగినది మండల విద్యాధికారి కుకుట్ల నరసింహ తెలిపారు.మండలంలోని మొత్తం 5 పరీక్షా కేంద్రాలలో 607 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయవలసి యుండగా సోమవారం జరిగిన పరీక్షలో 605 మంది విద్యార్థులు హాజరయ్యారని మండల విద్యాధికారి తెలిపారు.

# మహాధర్నాను జయప్రదం చేయండి

<u>నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 24</u>

మార్చి 1వ తేదీ నుండి 28వ తేది వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25వ తేదీన తహసిల్దార్ ఆఫీస్ ముందు చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేడు జరుగనున్న మహాధర్నాకు అందరూ హాజరయి విజయవంతం చేయానలి పిలుపునిచ్చారు ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న.సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డు, పెన్షన్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, రైతులకు సాగునీరు పలు సమస్యల పైన ఈనెల 25వ తేదన తహసిల్దార్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేయడం ఉంటుంది కాబట్టి ఈ ధర్నాకు కార్మికులు కర్షకులు రైతులు వ్యవసాయ కూలీలు పలు సమస్యలు పైన ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

# ప్రజావాణిలో 58 దరఖాస్తులు క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

<u>ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)</u>

ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వ్యక్తి వరకు అందేలా అధికారులు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి ప్రజల నుండి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అందరు ప్రజా సమస్యలను తీర్చటంలో మంచిగా విధులు నిర్వహిస్తున్నారని ఇలాగే ఎల్లపుడు విధులు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి లో భూ సమస్యలకి సంబంధి ంచి 22 దరఖాస్తులు,డి ఆర్ డి ఎ కి 9 ధరఖాస్తులు, పంచాయతీ రాజ్ శాఖకి 6 ధరఖాస్తులు మిగిలిన 21ధరఖాస్తులు వివిధ శాఖలకి సంబందించి వచ్చాయని మొత్తం 58 దరఖాస్తులు వచ్చాయని తదుపరి పరిశీలనకై అర్జీలను సంబంధిత అధికారులకి అందజేశారు.ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిక్షయ్ సివిర్ లో భాగంగా డిసెంబర్ 7 నుండి మార్చి 17 వరకు జరిగిన 100 రోజుల కార్యక్రమంలో దుర్భలమైన స్థితిలో ఉన్న 1,03,655 మందికి గాను 1,13,961 మందికి స్క్రీనింగ్ టెస్ట్ లు చేశామని అందులో 17838 అనుమానతులను గుర్తించి ఎక్సరే ద్వారా, ఎన్ఏఏటి ద్వారా టెస్ట్ లు చేసి 491 మందిని టి బి రోగులను గుర్తించామని ఇప్పటి వరకు జిల్లాలో నెలకి రూ.1000 చొప్పున 6 నెలలకి రూ. 6000 లను 1911 మందికి రూ.



85,01,500 లబ్ధిదారుల అకౌంట్ లో వేయటం జరిగిందని 1983 మందికి న్యూట్రిషన్ కిట్లు అందజేశామని వారికి టాబ్లెట్స్ , న్యూట్రిషన్ కిట్స్ అందజేశామని చికిత్సను 6 నెలలు కొనసాగేలా ఆశవర్కర్లు, ఎ యన్ యమ్ లు, మెడికల్ అధికారులు తరుచుగా మాట్లాడాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి టి బి నుండి విముక్తి కల్పించి సూర్యాపేట జిల్లాను టి బి రహిత జిల్లాగా మార్చేందుకు వైద్యాశాఖ తో పాటు అన్ని శాఖ లు సమన్వయము చేసుకుంటూ ప్రజలలో అవగాహనా కల్పించేందుకు కృషి చేయాలని తెలిపారు.తదుపరి జాతీయ క్షయ నిర్మూలన ప్రతిజ్ఞ ప్రతి ఒక్కరిచే చేపించారు.నిక్షయ్ సివిర్ కార్యక్రమం లో మంచిగా విధులు నిర్వహించిన 18మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లకి, 6సీనియర్ ట్రీట్ మెంట్ సూపర్ వైజర్లకి, 3సీనియర్ ల్యాబ్ సూపర్ వైజర్లకి,1డిస్ట్రిక్ట్ ప్రైవేట్ పబ్లిక్ మేనేజ్మెంట్, 1 డేటా ఎంట్రీ ఆపరేటర్ కి స్టేట్ అవార్డు కలెక్టర్ గారి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పా ంరావు, డి యమ్ హెచ్ ఓ అశోక్, డి పి ఓ యాదయ్య, డి ఈ ఓ అశోక్, సి పి ఓ కిషన్, సంక్షేమ అధికారులు లత, శంకర్, జగదీశ్వర్ రెడ్డి,అధికారులు, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

<u>భువనగిరి, మార్చి 24 ప్రభాతవార్త :</u>

ధాన్యం సేకరణలో అధికార యంత్రాంగం సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి అన్నారు. సోమవారం ఆయన జిల్లాలో రబీ 202425(యాసంగి ) ధాన్యం సేకరణకు సంబంధించి సురేంద్రపురి లోని వాసవి సత్రము, సమావేశ మందిరంలో జరిగన అధికారుల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు .ఈ సమావేశంలో ధాన్యము సేకరణలో ప్రాతినిధ్యం వహిస్తున్న సంబంధిత విభాగాల అధికారులు, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత, తూనికలు మరియు కొలతల, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ డి.హరికృష్ణ ల తో ధాన్యం సేకరణ పై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత శాఖ అధికారులకు అదన కలెక్టర్ కీలక సూచనలు చేశారు .రానున్న యాసంగి సీజన్ లో ధాన్యం దిగుబడి ఎక్కువ రానున్నందున ,దానికి సంబంధించిన ఏర్పాట్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. జిల్లాలో సుమారు 275000 ఎకరాల వరిపంట సాగు చేసినందున, సుమారుగా 7.00 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని, కొనుగోలు కేంద్రాలకు 4,50,000 టన్నుల ధాన్యం రానున్నదని అంచనా వేయడం జరిగిందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య పూర్తి సమన్వయంతో కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. నిర్వాహకులు ఏప్రిల్ మొదటి వారం నుంచి ధాన్యం వచ్చిన ప్రాంతాలలో స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారి సమక్షంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సూచన లు చేశారు..వరి పంటను అపరిపక్వంగా కోయడం ద్వారా, తాలు శాతం ఎక్కువగా వస్తుందని, పచ్చి పంటను కోయడం నేరంగా పరిగణించబడుతుందని, దాని కొరకు హార్వెస్టర్ యజమానులు తగు చర్యలు తీసుకొని పూర్తిగా ఎండిన పంటను మాత్రమే కోతలు చేపట్టాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏఈవోలు, ఏవోలు వరి కోతలను నియంత్రించాలని కోరారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని, తూర్పారబట్టి, ఆర బెట్టి తగిన తేమ శాతం వచ్చాక, ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని తెలిపారు.అదే విధంగా అకాల వర్షాలను దృష్టి లో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలలో తగినన్ని టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ శాఖ వారికి సూచించారు. ప్రతి కేంద్రంలో సరిపడు తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్ లు అందజేయాలని కోరారు. అదేవిధంగా జిల్లాకు అయిదు ఆటో మేటెడ్ ప్యాడీ క్లీనర్ లు కేటాయించినందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే గోనె సంచులు మిల్ పాయింట్ నుండి రవాణా అవుతున్నందున వాటిని సరియగు ప్రదేశంలో భద్ర పరచాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఐకెపి ,మార్కెటింగ్ ,పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# యాదాద్రిలో భక్తుల సందడి

**-స్వామివారి భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఆలయ ఈవో భాస్కరరావు**
**-స్వామివారి ప్రసాదాల టికెట్ కౌంటర్, దీపారాధన స్థలంలో ఏర్పాటు చేయాలని ఆదేశం**
**-ఎండాకాలం దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం జర్మన్ హాంగర్స్‌తో షెడ్డు నిర్మాణం**

*యాదగిరిగుట్ట మార్చి 23 ప్రభాతవార్త:*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో భక్తుల సౌకర్యాలపై ఆలయ ఈవో భాస్కరరావు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని భక్తుల సౌకర్యార్థం ఆలయ ఉత్తర రాజగోపురం ముందుగాల స్థలంలో జర్మన్ హాంగర్స్ వాటర్ ప్రూఫ్ షెడ్డును నిర్మాణం చేశారు. ఈ షెడ్డు క్రింద సుమారు 5000 మంది భక్తులు స్వామివారి దర్శనం అనంతరం సేద తీరే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ షెడ్డు కింద కూర్చునే భక్తుల కోసం చల్లటి త్రాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్టుగా ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు. కొండపైన శివాలయం ముందు ఏర్పాటుచేసిన స్వామి వారి ప్రసాద విక్రయశాల కౌంటర్ ని భక్తులు స్థానికుల కోరిక మేరకు ఆలయ ప్రాంతంలోని దీపారాధన స్థలంలో ఏర్పాటు చేయాలంటూ అధికారులకు ఆదేశించారు. స్వామి వారి లడ్డు పులిహోర తయారీ విభాగాన్ని పరిశీలించి స్వామివారి ప్రసాదాల తయారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంబంధించి అధికారులకు సిబ్బందికి తగు సలహాలు సూచనలు చేశారు. స్వామివారి దర్శనానికి శనివారం ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుండడంతో భక్తులకు ఎండాకాలం వేసవి తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది కావున ఎక్కువ సమయం క్యూలైన్లలో భక్తులు వేచి ఉండకుండా స్వామివారి కళ్యాణం టికెట్ తీసుకున్న భక్తులను నేరుగా తూర్పు రాజగోపురం ఎదురుగా ఉన్న గేట్ ద్వారా ఆలయంలోనికి



ప్రవేశించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను ఆలయ ఈవో భాస్కరరావు ఆదేశించారు. ఇలా చేయడం ద్వారా ఉదయం బ్రేక్ దర్శనం టికెట్లు కొన్న భక్తులు స్వామివారి కళ్యాణం టికెట్ కొన్న భక్తులు ఒకే సమయంలో ఆలయ ప్రవేశం ఉండడంతో భక్తులు ఒక్కసారిగా ఎక్కువై భక్తులు క్యూలైన్లలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా త్వరగా ఆలయంలోనికి చేరుకునే విధంగా భక్తులకు సౌకర్యంగా ఉంటుందని ఆలయ ఈవో భాస్కర రావు అన్నారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని మంచినీరు చల్వ పందిర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## యాదగిరీషుని సేవలో త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి



*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం టి.అమర్‌నాథ్ గౌడ్ త్రిపుర హైకోర్టు జడ్జి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు కార్యనిర్వాహణాధికారి భాస్కర్ రావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు గావించారు. దర్శనానంతరము వేదాశీర్వచనం, ప్రసాదం అందజేశారు.

## మతోన్మాదంపై పోరాటానికి సిద్ధం కావాలి

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త :*



భారతీయుల హృదయాలను ఉత్తేజపరిచిన విప్లవకారులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాటానికి సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు, ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లా 94వ వర్ధంతిలో ఎ` నివాళులు అర్పించినారు. ఈ ఒక జాతిని మరొక జాతి దోచుకోవడానికి వీలులేదని, సాంఘిక, ఆర్థిక, సామాజిక సమానత్వం సాధించేవరకు ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలనే నినాదంతో దేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులో ఉరికంబమెక్కిన పోరాట యోధులు, భారత జాతికి స్ఫూర్తి దాతలు వారని వారి ఆశయ సాధనలో ప్రజలందరూ ముందుకు నడవాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ మాజీ జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, మండల పట్టణ కమిటీ సభ్యులు జంగయ్య, వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, జంగారెడ్డి, బిక్షపతి, పుష్పలత, కమలమ్మ, అశోక్, రాజయ్య, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రను విజయవంతం చేయాలి

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త :*

ఈనెల 27న పెద్దరావులపల్లి నుండి పోచంపల్లి పట్టణం వరకు ధ్వంసమైన రోడ్డును బాగు చేయాలని, డబల్ రోడ్డు వేయాలని, మండలంలోని వివిధ గ్రామాల్లో, పట్టణంలోని వివిధ వార్డులలో ఉన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాదయాత్ర నిర్వహించి, తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న "మహా ధర్నా" ను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మండల, పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పోచంపల్లి నుండి భువనగిరి జిల్లా కేంద్రానికి పోవడానికి ముఖ్యమైన రోడ్డు రేవనపల్లి, గోస్కొండ, పెద్దరావులపల్లి మీదుగా భువనగిరికి పోయే రోడ్డు మొత్తం గుంతలు పడి కంకర తేలి ప్రయాణికులు ఇబ్బందులు పడుతూ ప్రమాదాల గురవుతున్నారని అన్నారు. ఈరోడ్డును బాగు చేయాలని కోరుతూ పెద్దరావులపల్లి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని, మండలంలో, పట్టణంలో ప్రజలు అనేక రకాలైన సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రధానంగా ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్స్, లింకు రోడ్లు



లాంటి అనేక రకాలైన సమస్యలను పరిష్కరించాలి మహాధర్న నిర్వహిస్తున్నామని ఈ ధర్నాలో ప్రజలందరు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ మాజీ జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, మండల పట్టణ కమిటీ సభ్యులు జంగయ్య, వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, జంగారెడ్డి, బిక్షపతి, పుష్పలత, కమలమ్మ, అశోక్, రాజయ్య, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# దాహం తీరేదెలా జిల్లాలో మండుతున్న ఎండలు

**-అడుగంటిన భూగర్భజలాలు**
**-పెరుగుతున్న దాహపు కేకలు**
**-గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి**
**-నీటి ఎద్దడి నివారణకు యాక్షన్‌ప్లాన్ సిద్ధం**

*భువనగిరి, ప్రభాతవార్త :*

నిప్పుల కొలిమిల ఎండలు మండుతున్నాయి. భూగర్భజలాలు అడుగంటి పోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో త్రాగునీటి ఎద్దడికి తీవ్ర కార్యరూపం దాల్చుతుంది. ఇప్పటికే జిల్లా పరిధిలోని రాజాపేట, ఆలేరు, యాదగిరిగుట్ట, సంస్థాన్‌నారాయణపురం, చౌటుప్పల్, భువనగిరి, గుండాల, ఆత్మకూరు(ఎం) తదితర మండలాల్లో నీటి సరఫరా చేసే టీడబ్ల్యూఎస్ స్కీం ఫోర్లలో జలాశయాలు గణనీయంగా పడిపోయాయి. జిల్లా కలెక్టర్ సారథ్యంలో జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వేసవిలో త్రాగునీటి ఎద్దడి నివారణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. జిల్లాలో ఇప్పటికే 167 ఆవాసాలలో నీటి ఎద్దడి తలెత్తినట్లు గుర్తించి అందుకు అవసరమైన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే జిల్లాలో



15 అద్దె బోర్లు తీసుకోవడంతో పాటు మరో 167 బోర్లను తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇదిలా ఉండగా .. భూగర్భజలాలు అడుగంటి పోయి బుక్కెడు మంచినీళ్ళ కోసం జిల్లాలో కొన్ని గ్రామాల ప్రజలు తల్లాడుతున్నారు. అందులో మోత్కూరు మండలం, జామచెట్లబావి, కొండాపురం, ఆలేరు మండలం శ్రీనివాసాపురం, మంతాపురి, పటేల్‌గూడెం, రాజాపేట మండలం పుట్టగూడెం, రేణుకుంట, నర్సాపురం, కొండారెడ్డిచెరువు, పాముకుంటతో పాటు గుండాల మండలం పెద్దపడిశాల, గుండాల, మరిపడిగ, తదితర గ్రామాల్లో నీటి ఎద్దడికి తీవ్ర కార్యారూపం దాల్చుతుండడంతో త్రాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

**-జిల్లాలలో పరిస్థితి ఇది.**

జిల్లాలోని 17 మండలాల పరిధిలో 719 ఆవాసాలలో 1,56,147 నల్లాలకు గ్రామీణ నీటి సరఫరా విభాగం నుంచి నీటి సరఫరా జరుగుతుంది. హెచ్‌ఎండబ్ల్యూఎస్ నుంచి భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలు పరిధిలోని ప్రజలకు నీటి సరఫరా జరుగుతుంది. ప్రస్తుతం 519 ఆవాసాలకు నీటి సరఫరా జరుగుతుంది. 61 ఎంఎల్‌డీలు నీటి సరఫరా జరగాల్సి ఉండగా ... ప్రస్తుతం 32 ఎంఎల్‌డీల నీటి సరఫరా జరుగుతుంది. ఏకేబీఆర్ నుంచి చౌటుప్పల్, పోచంపల్లి మండల పరిధిలోని 131 ఆవాస గ్రామాలకు 10.6 ఎంఎల్‌డీలకు గాను 9 ఎంఎల్‌డీల నీటి సరఫరా ప్రస్తుతం సరఫరా జరుగుతుంది. నల్గొండ ఉదయసముద్రం నుంచి మోత్కూరు, అడ్డగూడూరు, రామన్నపేట మండలాల పరిధిలోని 69 ఆవాసాలకు 8.52 ఎంఎల్‌డీల నీటి సరఫరా జరగాల్సి ఉండగా ... ప్రస్తుతం 8.32 ఎంఎల్‌డీల (మిలీనియమ్ లీటర్ ఫర్‌డే) సరఫరా జరుగుతుంది. వాస్తవంగా హెచ్‌ఎండబ్ల్యూఎస్ నుంచి 80.50 ఎంఎల్‌డీల నీటి సరఫరా జరగాల్సి ఉండగా .. ప్రస్తుతం 49 ఎంఎల్‌డీల నీటి సరఫరా మాత్రమే జరుగుతుండడంతో ఆలేరు, భువనగిరి, నియోజకవర్గాల పరిధిలో నీటిసరఫరాకు తీవ్ర సమస్యలు తలెత్తాయి. జిల్లా పరిధిలో 428 గ్రామపంచాయతీలు ఉండగా ... 353 చేతిపంపుల ద్వారా, 610 సింగిల్‌ఫేజ్, 1496 త్రిఫేజ్ మోటార్ల ద్వారా నీటి సరఫరా జరుగుతుంది. అందుకు గాను 38 డీపీవెల్స్, 1221 ట్యాంకుల ద్వారా నీటి సరఫరా జరుగుతున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ అదికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

***-నీటి ఎద్దడి రాకుండా యాక్షన్ ప్లాన్ సిద్ధం***

ప్రస్తుతం వేసవి సీజన్‌లో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ క్రిష్ణయ్య తెలిపారు. ప్రధానంగా ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు ప్రజల డిమాండ్ చేశారు. గోదావరి నీళ్ళు రాకపోతుండడంతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటిని అధిగమించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## వినియోగదారులకు అందుబాటులో పోచంపల్లి కోఆపరేటివ్ బ్యాంక్

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వినియోగ దారులకు మరింత సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నదని ఆ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ అన్నారు, న డై హౌస్ నిర్వహించిన మాహసభ సమావేశంలో మాట్లాడుతూ బ్యాంకు యొక్క వాట ధనము 8.51 కోట్లకు చేరినట్లుగా అలాగే 2 03.35 కోట్లు ఉండగా డిపాజిట్లు 230, 84 కోట్లు కలవని బ్యాంకు మంజూరు చేసిన అప్పులు 122,01 వీడికి కోట్లకు చేరినవని ప్రస్తుతం 10 బ్రాంచ్ లతో కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని మరొక నాలుగు శాఖలు అతి త్వరలో తుర్కయంజాల్, ఇబ్రహీంపట్నం, ఆమనగల్, కల్వకుర్తి పట్టణాలలో ప్రారంభిస్తామని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సీఈవో సీత శ్రీనివాస్, బ్యాంక్ వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం, ఏలే హరిశంకర్, సురపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్ల స్వామి, బిట్టు భాస్కర్, మక్తాల నరసింహ, సీత హరిప్రసాద్ ,సీత సత్యనారాయణ, సిద్దగోని రంగయ్య గౌడ్, కుడికాల బాల నరసింహ, భోగ సిద్ధిరాము, లు కొండ శంకరయ్య, భోగ విష్ణు, బండి యాదగిర్రి సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్ ,మేనేజర్లు రచ్చ శ్రీనివాస్ పాల్గొన్నారు.